RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక


Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 30 జూలై 2026 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:53

# విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని ఆరోపణ

## అమిత్ షాపై రాహుల్ గాంధీ మరోసారి ఆరోపణలు




లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పేందుకు కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ నిరాకరించారు. జంతర్‌మంతర్‌లో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాత్ర ఉందన్న ఆరోపణలను మరోసారి పునరుద్ఘాటించారు. "అమిత్ షానే ఆదేశాలు ఇచ్చి ఉండాలి.. లేకపోతే ఏం జరుగుతోందో ఆయనకు తెలియకపోయి ఉండాలి" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సమావేశం వాయిదా పడిన తర్వాత కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ మాట్లాడారు. క్షమాపణ చెబితే ప్రసంగం కొనసాగించేందుకు అవకాశం ఇస్తామని తనకు చెప్పారని, కానీ బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు తాను ఎప్పటికీ క్షమాపణ చెప్పబోనని స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా దేశానికి సంబంధించిన కీలక అంశాలను లేవనెత్తే హక్కు తనకు ఉందని అన్నారు.

నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా ఆందోళన చేసిన విద్యార్థులపై పెల్లెట్ గన్స్ వాడారని రాహుల్ ఆరోపించారు. ఒక విద్యార్థి కంటి చూపు కోల్పోయే పరిస్థితి వచ్చిందని, దీనికి సంబంధించిన ఎయిమ్స్ వైద్య నివేదికను తాను చూశానని చెప్పారు. మేకులున్న లాఠీలు, షాక్ బ్యాటన్లతో మహిళలు, మైనర్లపై కూడా దాడులు చేశారని ఆరోపించారు. నిరసన సమయంలో అమిత్ షా పోలీసు అధికారులతో మాట్లాడడం తాను స్వయంగా చూశానని కూడా పేర్కొన్నారు. ఆ తర్వాత జితేంద్ర సింగ్ కు అమిత్ షా నుంచి వరుసగా కాల్స్ వచ్చాయని అన్నారు.

అంతకుముందు లోక్‌సభలో రాహుల్ చేసిన ఆరోపణలపై అధికార పక్ష సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలకు ఆధారాలు చూపాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. స్పీకర్ ఓం బిర్లా కూడా ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దని సూచించారు. మరోవైపు రాహుల్ ఆరోపణలను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పూర్తిగా ఖండించారు. నిరసనల సమయంలో కాల్పులు జరగలేదని, అలాంటి ఆదేశాలు కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.





ఢిల్లీ... ఢిల్లీ లోని ఏఐసీసీ పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో ప్రారంభమైన టీపీసీసీ సమన్వయ కమిటీ ( కో ఆర్డినేషన్) సమావేశం..
పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, CWC సభ్యులు దామోదర రాజా నర్సింహా, వంశీ చంద్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క..

# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ

**గ్రేడ్ 1, 2, 3 ఈవోలుగా 168 మందికి ఉత్తర్వులు అందజేసిన మంత్రి కొండా సురేఖ**

**48 మంది ఉద్యోగులకు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరికి గ్రేడ్ 2, ఒకరికి గ్రేడ్ 1 ఈవోలుగా పదోన్నతి**



15 మంది అర్హులైన అర్చకులకు /వారి కుటుంబ సభ్యులకు పదవీ విరమణ, డెత్ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు చేస్తూ ఉత్తర్వుల అందజేత

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పనితీరుకు దేవాదాయ శాఖ పనితీరే నిదర్శనమన్న మంత్రి సురేఖ

ఉద్యోగుల హక్కులను కాపాడటంలో, వారికి దక్కాల్సిన ప్రయోజనాలను అందించడంలో ఎప్పుడూ ముందుంటామన్న మంత్రి సురేఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే దిశగా కార్యాచరణను అమలుచేస్తున్నామని స్పష్టీకరణ

దేవాదాయశాఖలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఇక నుంచి స్వాతంత్ర్యదినోత్సవం లేదా గణతంత్ర దినోత్సవాల సందర్భంగా అవార్డులు, రివార్డులు అందించేలా కార్యాచరణను రూపొందించాలని దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావును ఆదేశించిన మంత్రి

మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు లపై ఉద్యోగుల ప్రశంసల జల్లు

దేవాదాయశాఖ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, అర్చకుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణను అమలుచేస్తున్నామని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ తెలిపారు. బుధవారంనాడు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్(ఆడిటోరియం (దేవులపల్లి రామానుజరావు కళామందిరం) వేదికగా జరిగిన ఉద్యోగుల పదోన్నతుల కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరిలో 48 మంది ఉద్యోగులు గ్రేడ్ 3 ఈవోలుగా, ఇద్దరు గ్రేడ్ 2 ఈవోలుగా, ఒకరు గ్రేడ్ 1 ఈవోలుగా మంత్రి సురేఖ చేతులు మీదుగా పదోన్నతుల ఉత్తర్వులను అందుకున్నారు. వీరితో పాటు అర్చక సంక్షేమ నిధి ద్వారా అర్హులైన 15 మంది అర్చకులకు (వారి కటుంబ సభ్యులు) పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీ, వివాహ రుణం మంజూరు ఉత్వర్వులను మంత్రి సురేఖ అందించారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావు, రాష్ట్ర దేవాలయ పాలనా సంస్థ (SITA) డైరక్టర్ చిలకపాటి విజయ రాఘవాచార్యులు, ఆర్జెసి రామకృష్ణారావు, డిప్యూటి కమిషనర్ వినోద్ రెడ్డి, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, శ్రీనివాస్, ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, టెంపుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి, తెలంగాణ దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగ జాక్ కన్వీనర్ డి.వి.ఆర్.శర్మ, పలువురు దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవాళ గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతులు అందుకున్నవారితో కలిపి, గతంలో గ్రేడ్ 1, గ్రేడ్ 2 కేటగిరీల్లోనూ

మిగతా 2 లో

# దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**21వేల కోట్లతో రైతన్నపై రుణభారం తగ్గించాం**

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం.**

**ఖమ్మం రూరల్ మండలంలో రూ.7.21 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన**



మిగతా 2 లో

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 29 ప్రజాబలం:**ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటనూ తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతోందన్నారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండల పరిధిలో రూ.7.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. డాక్యా తండాలో రూ.1.41 కోట్లతో మంగళగూడెం--డాక్యా తండా రోడ్డు, పల్లెగూడెంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుంచి ఎన్.ఎస్.పీ. మీదుగా పల్లెగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.



ఢీల్లీలో మల్లికార్జునకార్గేను మర్యాద పూర్వకంగా కలిసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క,మంత్రి ఉత్తమ్‌కూమార్‌రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కూమార్‌గౌడ్

ప్రజాబలం

30 జూలై 2026 గురువారం

# పీఓకేలో ఏం జరుగుతోంది

దాదాపు రెండు నెలలుగా కొనసాగుతోన్న ప్రజా ఆందోళనలతో పాక్ ఆక్రమిత కశ్మీర్ అట్టుడుకుతోంది. ఎన్నికలను బహిష్కరిస్తూ చేపట్టిన ఉద్యమం ఉద్రిక్తంగా మారింది. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన లాంగ్ మార్చ్‌కు ముందు భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో కనీసం 20 మంది నిరసనకారులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పాక్ బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించి, గాల్లోకి కాల్పులు జరిపాయి. అయినప్పటికీ జనం వెనక్కి తగ్గలేదు.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉద్యమాన్ని ఉక్కుపాదం అణచివేయడానికి దాయాది చేయని ప్రయత్నం లేదు. పీఓకేలో ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చిన స్థానికులపై క్రూరత్వానికి పాల్పడుతోంది. ముజఫర్‌పూర్ లాంగ్ మార్చ్‌కు ముందు నిరసనకారులపై పాకిస్థాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో గత 24 గంటల్లో కనీసం 20 మంది కశ్మీరీలు మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారు. రావల్కోట్‌లోని డ్రైక్ వద్ద నిరసనకారులను పాక్ బలగాలు లక్ష్యంగా చేసుకోవడంతో హింస చెలరేగినట్లు సమాచారం. ఎన్నికలను బహిష్కరణకు పిలుపునిచ్చిన జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) కోర్ కమిటీ సభ్యుడు, అధికార ప్రతినిధి ఉమర్ నజీర్ కశ్మీరీ సోదరుడు ఉస్మాన్ నజీర్‌తో సహా 20 మందిని భద్రతా దళాలు హతమార్చినట్లు వర్గాలు తెలిపాయి. దీంతో జూన్ 5 నుంచి పాకిస్థాన్ సైన్యం కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 80కి చేరుకుంది.గుమిగూడి ఉన్న నిరసనకారులపై భద్రతా దళాలు కాల్పులు జరపడంతో మృతదేహాలు రోడ్లపై చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. పీఓకే ఇన్‌ఫ్లూయెన్సర్ అఖీల్ భాయ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. మాకు అండగా నిలబడాలని వేడుకున్నాడు. “మిత్రులారా మా పరిస్థితులు చాలా దయనీయంగా మారాయి… రావల్కోట్ మృతదేహాలతో, గాయపడినవారితో నిండిపోయింది.. దేవుడి కోసం, ఈ క్షణంలో మాకు అండగా నిలబడండి.. దయచేసి, మాకు తోడుగా ఉండండి” వేడుకున్నాడు.తృటిలో నేను ప్రాణాలతో బయటపడ్డాను. నా ప్రాణాల గురించి ఇక చింతలేదు.. ఎంతో మంది సోదరులు అమరులైన తర్వాత నేను మీముందుకు వచ్చి చేతులు జోడించి వేడుకుంటున్నాను.. దయచేసి కొంచమైన విచక్షణతో ఆలోచించండి.. ఈ వీడియోను చూస్తున్న అంతర్జాతీయ మీడియాను విజ్ఞప్తి చేసేది ఒకటే.. దయచేసి మాకు మద్దతు ఇవ్వండి. మేము ప్రశాంతమైన ప్రజలం.. లెక్కలేనన్ని మృతదేహాలు, లెక్కలేనంత మంది గాయపడ్డారు. మృతదేహాలను మా భుజాలపై మోసి మోసి అలసిపోయాం” అని ఆవేదన వ్యక్తం చేశాడు.పీఓకేలో ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చి, ఉద్యమాన్ని నడిపిస్తున్న జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నాయకులను పాకిస్థాన్ సైన్యం లక్ష్యంగా చేసుకుంది. సోమవారం నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలుకాగా.. భద్రత కోసం 14 వేల మందికిపైగా సైనికులను పీఓకేలో ఇస్లామాబాద్ మోహరించింది. అంతేకాదు, పలు ప్రాంతాల్లో స్నైపర్లను మోహరించగా.. ఆందోళనకారులను చెదరగొట్టడానికి భద్రతా దళాలు నిజమైన తూటాలు, లాంగ్ రేంజ్ టియర్ గ్యాస్ షెల్స్ ఉపయోగిస్తున్నాయని ఆరోపణలు వచ్చాయి.ఐఏఎన్ఎస్ నివేదిక ప్రకారం.. గత కొన్నివారాల నుంచి నిరసనలు జరుగుతున్న ఈ ప్రాంతంలో అసమ్మతిని ఉక్కుపాదం అణచివేయడానికి ఆందోళనకారులపై కాల్పులు జరపాలని భద్రతా దళాలను ఆదేశించారు. పీఓకే ప్రజలపై బలప్రయోగంతో పాటు ఇంటర్నెట్, మొబైల్ సేవలను కూడా ప్రభుత్వం నిలిపివేసింది. ఆ ప్రాంతంలోని అనేక చోట్ల విద్యుత్, నీటి సరఫరాను కూడా నిలిపివేశారు.పీఓకే స్థానిక అసెంబ్లీలోని 53 స్థానాలకు గానూ 45 సీట్లకు ఆగస్టు 10 వరకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన 8 స్థానాలకు మహిళలు, టెక్నోక్రాట్స్, మతపెద్దలను నామినేట్ చేస్తారు.పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై భారత్ స్పందించింది. పీఓకేలో జరుగుతోన్న మానవహక్కుల ఉల్లంఘనలను బయట ప్రపంచానికి తెలియకుండా కప్పిపుచ్చుకునే ప్రయత్నాల్లో భాగమే ఈ ఎన్నికల నాటకని భారత్ మండిపడింది. ఆక్రమిత ప్రాంతం ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తీవ్ర స్థాయిలో దాయాదిపై విమర్శలు గుప్పించారు.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో స్థానిక అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్నాయనే వార్తలను మనం చూశాం.. జమ్మూ కశ్మీర్, లడక్ సహా బలవంతంగా పాక్ ఆక్రమించుకున్న భూభాగం ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. అక్కడ జరుగుతున్న ఎన్నికల తతంగం ఇస్లామాబాద్ ఆక్రమణలను కప్పిపుచ్చుకోవడం, తీవ్ర మానవహక్కుల ఉల్లంఘనల వంటి అకృత్యాలను బయటి ప్రపంచానికి తెలియకుండా చేసే ప్రయత్నమే. ఆర్థిక వనరుల దోపిడీ, ప్రాథమిక హక్కులు హరించడం, అణచివేత వంటి వాటి ఫలితమే ఇటీవల అక్కడ జరుగుతున్న ఉద్యమం” అని రణ్‌ధీర్ జైస్వాల్ పేర్కొన్నారు మైనారిటీలు, వారి సాంస్కృతిక హక్కుల పరిరక్షణలో ఆ దేశానిది అత్యంత చెత్తన రికార్డు.. అలాంటి వారు చేస్తోన్న వ్యర్థ ప్రయత్నాలను మరింత నకిలీవిగా కనబడేలా చేస్తాయి”అని ఆయన అన్నారు. గతేడాది పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. జులై 27వ తేదీన మిర్పూర్ డివిజన్‌లోని 13 సీట్లకు పోలింగ్ ముగిసింది. ముజఫర్‌బాద్ డివిజన్‌లోని 9తో పాటు శరణార్థులకు కేటాయించిన 12 సీట్లకు ఆగస్టు 2, పూంచ్ డివిజన్‌లోని 11 స్థానాలకు ఆగస్టు 10న పోలింగ్ నిర్వహిస్తారు.

# దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున కేవలం 9 రోజుల్లోనే రూ.9,200 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ ద్వారా 25 లక్షల మంది రైతులకు రూ.21,000 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గించామని వివరించారు. సన్న వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు.నాలుగు విడతల్లో నిరుపేదల సొంతింటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలతో కలిపి ఇప్పటివరకు మొత్తం 7 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండో విడతలో మిగిలిన గ్రామాలకు త్వరలోనే ఇళ్లు మంజూరు చేస్తామని, రాబోయే మూడో, నాలుగో విడతల్లో అర్హులైన ప్రతీ కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

మహిళా సాధికారతే ధ్యేయం :

రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామీణ రహదారులు, విద్యాసం స్థలు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఆగిపోకుండా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఈఈ మహేష్‌బాబు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతిని ధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏపీ బీజేపికి ఏమైంది...

విశాఖపట్టణం,జూలై 29, ఏపీలో భారతీయ జనతా పార్టీ పరిస్థితి ఏంటో అర్థం కావడం లేదు. ఆ పార్టీ అనుకున్న స్థాయిలో ముందుకెళ్లడం లేదు. పొత్తులో భాగంగా సీట్లు, ఓట్లు పెరిగాయే తప్ప.. గత రెండు సంవత్సరాలుగా ఆ పార్టీ పుంజుకున్న దాఖలాలు కనిపించడం లేదు. ఆ పార్టీలో పెద్దగా చేరికలు లేవు. చేరిన వారు సైలెంట్ గా ఉన్నారు. పాత నేతలు వ్యూహాత్మక సైలెన్స్ పాటిస్తున్నారు. పొత్తులో భాగంగా పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ పని తాను చేసుకుంటున్నారు. ఎందుకో పార్టీని అభివృద్ధి చేసే ఆలోచన ఆ పార్టీ నేతల్లో కనిపించడం లేదు. ఏపీ విషయంలో హై కమాండ్ సైతం పెద్దగా పట్టించుకోవడం లేదు.రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ముగ్గురు ఎంపీలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక రాష్ట్ర మంత్రి ఉన్నారు. ఒక కేంద్రమంత్రి కొనసాగుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తన ముద్ర చూపలేకపోతోంది ఏపీలో. కనీస స్థాయిలో చురుకైన పార్టీ కార్యక్రమాలు కూడా లేవు. అదే తెలంగాణలో అయితే నిత్యం బిజెపి పెద్దల పర్యటనలు, ప్రభుత్వ వైఫల్యాలపై కార్యక్రమాలు చేపడుతున్నారు. అయితే ఏపీలో అది సాధ్యం కాదు. ఎందుకంటే బిజెపి ఇక్కడ మిత్రపక్షం. అయితే పార్టీ పరంగా కూడా యాక్టివ్గా కార్యక్రమాలు లేవు. ఇతర పార్టీల నుంచి చేరికలు లేవు. ఫలితంగా ఆ పార్టీ అనుకున్న స్థాయిలో పుంజుకోలేకపోతోంది.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పివిఎన్ మాధవ్ వ్యవహరిస్తున్నారు. ఆయన బాధ్యతలు తీసుకున్నాక పార్టీ మరింత పుంజుకుంటుందని అంచనా వేశారు. కానీ ఎందుకో అనుకున్న స్థాయిలో ముందుకు వెళ్లలేకపోతోంది. పార్టీ బాధ్యతలు తీసుకున్న కొత్తలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలకు సిద్ధపడ్డారు మాధవ్. తరువాత చురుకుదనం తగ్గింది. కేవలం కూటమితో ముందుకు వెళ్లడమే తప్పించి.. స్వతంత్రంగా ఏపీలో పార్టీ ముందుకెళ్లే పరిస్థితి లేదు. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. కనీసం బిజెపి ఉనికి చాటుకుంటుందా? లేదా అన్నది అనుమానమే. తమ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న చోట కూడా స్థానిక నాయకత్వం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. అయితే భారీగా చేరికలు ఉంటాయని అప్పట్లో అంచనాలు ఉండేవి. కానీ ఎందుకో ఇప్పటికే చేరిన వారు యాక్టివ్ గా లేరు. అందుకే కొత్తగా ఎవరూ ముందుకు రావడం లేదు. మరి ఏపీ విషయంలో బిజెపి ఆలోచన ఏంటో ఇంతవరకు తెలియడం లేదు. ఇలా అయితే ఆ పార్టీకి కష్టమే?

## గాయపడిన కానిస్టేబుళ్లకు సీపీ సజ్జనర్ పరామర్శ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** విధి నిర్వహణలో భాగంగా డ్రగ్స్ తనిఖీల సమయంలో గాయపడిన హెచ్-న్యూ కానిస్టేబుళ్లు ఎన్.మహేందర్ యాదవ్, ఎమ్.వంశీధర్‌లను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ పరామర్శించారు. మంగళవారం లంగర్‌హౌజ్, ప్రశాంత్‌నగర్‌లోని ఆ కానిస్టేబుళ్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి.. వారి ఆరోగ్య పరిస్థితిని, క్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా విధి నిర్వహణలో వారు చూపిన తెగువను ప్రశంసించారు. వారికి మనోధైర్యం కల్పిస్తూ.. ఎవరూ అధైర్యపడొద్దని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ పరామర్శలో టాస్క్ ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ కూడా సీపీ వెంట ఉన్నారు.

ఈ నెల 26న ఆబిడ్స్ తిలక్‌రోడ్డు ప్రాంతంలో డ్రగ్స్ సమాచారంతో ‘హెచ్-న్యూ’ బృందం తనిఖీలకు వెళ్లింది. ఆ సమయంలో అక్కడ ఉన్న నీలిరంగు బలేనో కారు (TG 12 8766) డ్రైవర్.. పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో వాహనాన్ని అత్యంత వేగంగా రివర్స్ చేస్తూ వారిపైకి దూసుకొచ్చాడు.ఈ ప్రమాదంలో కారు చక్రం కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ కాలిపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో మరో కానిస్టేబుల్ వంశీధర్‌కు కూడా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఇద్దరు కానిస్టేబుళ్లు సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది, ఇటీవల డిశ్చార్జ్ అయి ఇంటికి చేరుకున్నారు.మరోవైపు విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ప్రాణాంతక దాడికి పాల్పడి పరారైన కారు డ్రైవర్‌పై ఆబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# దేవాదాయ శాఖలో మరోసారి పదోన్నతుల పండుగ





మొదటి పేజీ తరువాయి

పదోన్నతులు ఇవ్వడం ద్వారా మొత్తం 168 మంది ఉద్యోగులకు కార్యనిర్వహణాధికారులుగా పదోన్నతి కల్పించి, ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. సరిగ్గా పది రోజుల క్రితం రవీంద్రభారతి వేదికగా వేదపండితులు, అర్చకులు, పరిచారకులు, డోలు, సన్నాయి కళాకారులు తదితర 191 ధార్మిక నియామక ఉత్తర్వులు అందజేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ఇది నిదర్శనమని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.అర్చక సంక్షేమ నిధి కింద పదవీ విరమణ, మరణ గ్రాట్యుటీని రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచడంతో పాటు అంత్యక్రియల సహాయాన్ని రూ.20 వేల నుంచి రూ.30 వేలకు పెంచి అర్చక కుటుంబాలకు మరింత భరోసా కల్పించామని మంత్రి తెలిపారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించామని, గోదావరి పుష్కరాలు (2027), కృష్ణ పుష్కరాలు (2028) కోసం ఇప్పటికే ప్రణాళికాబద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పుష్కరాలు అంటే తెలంగాణ అనే స్థాయిలో రానున్న పుష్కరాలు చేపడతామని మంత్రి సురేఖ అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖలో సంస్కరణల యుగానికి శ్రీకారం చుట్టామని, నియామకాలు, పదోన్నతులు, ఉద్యోగుల సంక్షేమం, భక్తులకు మెరుగైన సేవలు, ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింపచేస్తూ, దేవాదాయశాఖను మరో స్థాయిలో నిలబెట్టేలా కార్యక్రమాలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దశాబ్దాల నిరీక్షణకు తెరపడడంతో ఈవోలుగా పదోన్నతులు అందుకున్న ఉద్యోగులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ ఉద్యోగ జీవితంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన గుర్తింపు లభించడంతో వారంతా మంత్రి కొండా సురేఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అంబర్ పేట మహంకాళి బోనాల ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

## ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు



హైదరాబాద్, జూలై 29: అంబర్‌పేట్ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై ప్రభుత్వ సలహాదారు వి. హనుమంత రావు బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఆగస్టు 9న అంబర్ పేట్ మహంకాళి ఆలయంలో అమ్మవారి బోనాలు జరగనున్నందున ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిహెచ్ఎంసి, ట్రాన్స్ కో, పోలీస్, జలమండలి, వైద్యారోగ్యశాఖ, కల్చరల్ డిపార్ట్ మెంట్ లు సమన్వయంతో విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ బోనాలకు అధికసంఖ్యలో భక్తులు పాల్గొంటున్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ బోనాల ఉత్సవాలను తెలంగాణ ప్రజలు అత్యంత వైభవోపేతంగా జరుపుకుంటారని, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయన్నారు.

ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వం రూ. 20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు బల్మూర్ వెంకట్, ఎస్ పిడిసిఎల్ ఎం.డి.జితేష్ వి.పాటిల్,సమాచార,పౌర సంబంధాలశాఖ అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్, వాటర్ వర్క్స్ జిఎం, ఆర్ టిసి ఇడి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



బుధవారంనాడు ఢిల్లీ లో కర్ణాటక పీసీసీ అధ్యక్షులు హరిప్రసాద్ ని కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధ్యక్షులుబొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### కోమటిపల్లి ఆటవీ ప్రాంతంలో భారీ సుడిగాలులు

ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి అటవీ ప్రాంతంలో భారీ పెద్ద సుడిగాలులు విధ్వంంస సృష్టించాయి. వర్షంతో సహా టోర్నడో తరహాలో సుడిగాలులు కలవరం లేపాయి. ఫలితంగా అటవీ ప్రాంతం తో పాటు రోడ్డుపైనా విరిగి పలు చెట్లు పడిపోయాయి. రెండేళ్ల క్రితం మేడారం అడవుల్లో వచ్చిన సుడిగాలుల తరహాలోనే వచ్చిన సుడిగాలులతో అటవీ ప్రాంతంలో పెద్ద మొత్తంలో చెట్లు కూలిపోయాయి. వర్షం తో పాటు రాత్రి కావడంతో ఎన్ని చెట్లు విరిగి పడ్డాయో ఇప్పుడు చెప్పలేమని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామన్నారు.

# యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకున్న సి.ఎస్ సంజయ్ జాజు





యాదాద్రి, జూలై 29: తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) సంజయ్ జాజు, ఐఏఎస్ యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని, యాదాద్రి దేవస్థానం (వైటీడీ) ఎక్స్-ఆఫీషియో సభ్యుడిగా ఆలయ ప్రధానాలయంలోని బంగారు వాకిలి వద్ద ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) భవాని శంకర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను అధికారికంగా స్వీకరింపజేశారు.

# దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ పౌర సేవల వేదికగా మీ-సేవను తీర్చిదిద్దాలి:

# ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, జూలై 29: ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరంగా, వేగవంతంగా, పారదర్శకంగా అందించేందుకు మీ-సేవ వ్యవస్థను దేశంలోనే అత్యుత్తమ డిజిటల్ పౌర సేవల వేదికగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బుధవారం మీ-సేవ విభాగం పనితీరుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, ఈ-గవర్నెన్స్ ప్రాజెక్టులు, డిజిటల్ సేవల పురోగతిని సిఎస్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి మీ-సేవ ద్వారా అందించే సేవల పరిధిని మరింత విస్తరించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 33 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అనేక సేవలు మీ-సేవ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను ఈ వేదికలో చేర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

ప్రస్తుత ఆధునిక సమాచార సాంకేతికత, కృత్రిమ మేధస్సు (AI), డేటా ఆధారిత పరిష్కారాలను మీ-సేవ వ్యవస్థతో అనుసంధానించి, ఈ-గవర్నెన్స్ సేవలను ప్రజల ముంగిటకు మరింత సమర్థవంతంగా తీసుకెళ్లే విధంగా ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వీలైనన్ని ఎక్కువ సేవలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, సమయానుకూలమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న ప్రధాన కార్యదర్శి, మీ-సేవను దేశంలోనే ఆదర్శవంతమైన పౌర సేవల వేదికగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, మీ-సేవ డైరెక్టర్ రవికిరణ్‌తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డీకే శివ కుమార్ ను కలిసిన ఉత్తమ్ , మహేష్ గౌడ్



ఢిల్లీలోని కర్ణాటక భవన్ లో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ తో సమావేశం అయిన తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్...

కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివ కుమార్ తో కర్ణాటక, తెలంగాణ అంతరాష్ట్ర నదీ జలాల అంశాలపై చర్చించిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

తుంగభద్ర, కృష్ణ నదీ జలాలు అంత రాష్ట్ర జల అంశాలపై కీలకంగా చర్చించిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

# హైడ్రా పై కేటిఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కౌంటర్

**గాంధీ భవన్ లో ప్రజలతో మంత్రుల ముఖాముఖి పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరిస్తున్న మంత్రి తుమ్మల..**

**టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సూచన మేరకు గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ప్రజలతో ముఖాముఖి...**





బంగాళాఖాతంలో మునిగిపోయిన వాళ్లే హైడ్రా ను బంగాళాఖాతం లో వేస్తాం అంటే అర్థం లేదు...

వర్షాకాలం వచ్చినా ఇప్పటికి 30శాతం లోటు వర్ష పాతం నమోదు ఉంది..

150 ఏండ్ల నుండి చూడని ప్రకృతి వైపరీత్యం ఎలినినో..

ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ లో కూడా తీవ్ర ఎలినో ప్రభావం ఉంటుంది..

ప్రకృతి వైపరిత్యాన్ని గ్రామ,గ్రామాన ప్రజలకు తెలియజేస్తున్నాం..

అన్ని శాఖల సమన్వయం తో పని చేస్తున్నాం..

రైతులు మెట్ట పంటలు వేస్తున్నారు..

ఆయిల్ పామ్ వైపు ఎక్కువగా రైతులు మొగ్గుచూపుతున్నారు..

గాంధీ భవన్ ను దేవాలయం గా భావించి నమ్మకంతో ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి వస్తున్నారు..

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు సంబందిత అధికారులకు పంపిస్తున్నాం..

ఏ పార్టీ నిర్వహించని ముఖాముఖి ని కాంగ్రెస్ నిర్వహిస్తుంది..

పేదలు, మధ్యతరగతి వర్గాల సమస్యలు పరిస్కారం అవుతుందని నమ్మకం తో వస్తున్నారు..

కలెక్టర్ల తో మాట్లాడి సమస్యలు పరిస్కారం చేస్తున్నాం..

# రెండేళ్లలో హైడ్రా మేజర్ ఆపరేషన్లు

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండలంలోని ఐలాపూర్ గ్రామంలో 816 ఎకరాల ప్రభుత్వ

**కబ్జాలు తొలగిన భూమి 3325 ఎకరాలు**
**-- ప్రభుత్వ భూముల ఆక్రమణలను తొలగించి - 2665**
**-- చెరువుల ఆక్రమణలు తొలగించి - 454.11**
**-- పార్కుల ఆక్రమణలు తొలగించి - 90.39**
**-- ప్రజావసరాలకు ఉద్దేశించిన ఆక్రమణలు తొలగించి - 26.31**
**-- నాలా ఆక్రమణలు తొలగించి - 25.37**
**-- రహదారులు, ఫుట్పాత్లు తొలగించి - 62.18**


భూమిని కాపాడింది. సుప్రీంకోర్టు న్యాయంవాదినని చెబుతూ.. ప్రభుత్వ భూములు తెగనమ్మిన ముఠీంకు ముకుతాడు వేసి.. 40 ఎకరాల ఆక్రమణలను తొలగించింది. అక్కడ ఒక అంగుళం భూమి కూడా కబ్జా కాకుండా.. ముున్ముందు కబ్జాలకు ఆస్కారం లేకుండా ఫెన్సింగ్ వేయడమైంది.

మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం విలేజ్లో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్కు కేటాయించిన భూమి ఆక్రమణలకు గురౌతుంటే.. హైడ్రా రంగంలోకి దిగి 300ల ఎకరాల భూమిని కాపాడింది. ఈ భూముల్లో అంతర్జాతీయ స్థాయి ఇంటర్ స్టేట్ బస్సు టర్మినల్సు 100 ఎకరాల్లో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయం, పాఠశాలలు, కళాశాలలు నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

రంగారెడ్డి జిల్లా

శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్లో 40 ఎకరాలను కాపాడింది. యూఎల్సీ భూములలో పాగా వేసిన వారిని ఖాళీ చేయించి ఆ భూమిని స్వాధీనం చేసుకుంది. ఇందులోని 10 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ స్కూల్తో పాటు కళాశాలు, వసతి గృహాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తోంది.

అనేక లే



ఔట్లన్నీ కలిపి..

దివ్యానగర్ లే ఔట్గా మార్చి అక్కడ ప్లాట్లు





అవ్వాలంటే.. నల్లమల్లారెడ్డికి ఆ ప్లాటు యజమాని కప్పం కట్టాలి. ఆ ప్లాట్లలోకి వెళ్లడానికి వీలు లేకుండా చేసిన వారికి గుణపాఠం చెప్పింది హైడ్రా. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపాలిటీలో 200ల ఎకరాల

ప్రహారీ

నిర్మించి పరిసర కాలనీలకు దారులు మూసేసిన వైనంపై హైడ్రా చర్యలు తీసుకుంది. ప్రహరీలను తొలగించి కాలనీలకు దారి చూపింది.

సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని మేడ్చల్ - మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాల పరిధిలో 106 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా కబ్జాదారులు వాటాలేసుకుని కాజేయాలని ప్రయత్నించారు. కంటోన్మెంట్ ప్రాంతంలో గల జీఎల్ ఆర్( జనరల్ ల్యాండ్ రిజిస్టర్) నంబరు 243, 255లలో ఉన్న 106 ఎకరాల ప్రభుత్వ భూమిలోకి లోతుకుంట సర్వే నంబర్ 1, 2 తో ఎంటర్ అయి ఏకంగా లే ఔట్ వేసేశారు. అక్కడ పర్యావరణానికి తూట్లు పొడుస్తూ సహజసిద్ధంగా ఉన్న కొండలను పేల్చుతూ వణ్యప్రాణుల మనుగడకు భంగం కలిగించారు. చిట్టి అడివిని

చుట్టూ







చేసుకున్నారు.

తలపించే విధంగా ఉన్న పచ్చని గుట్టల్లో నెమళ్లు ప్రాణ భయంతో నివాస ప్రాంతాల్లోకి పారిపోయే విధంగా అక్కడ కొండలను పేల్చిన ఘటనలపై స్థానికులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రికాస్ట్ ఇటుకలతో ప్రహరీలు నిర్మించి ఆక్రమణల పర్వానికి తెరలేపగా.. వాటిని తొలగించి 106 ఎకరాల చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. దీంతో స్థానికులు

సంబరాలు

పెద్దయెత్తున హైడ్రాకు మద్దతుగా ర్యాలీలు తీశారు. టపాసులు పేల్చి హైడ్రా జిందాబాద్ అంటూ ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహాదూర్గూడ

గ్రామంలోని 25, 26 సర్వే నంబర్లలో 650 ఎకరాలను హైడ్రా జులై 18వ తేదీన కాపాడింది. ఇదే జిల్లాలోని శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలోని సర్వే నంబరు 46లో ఉన్న 84 ఎకరాల ప్రభుత్వ భూమికి హైడ్రా ఫెన్సింగ్ వేసింది.

## రాహుల్ గాంధీ మాటకు కట్టుబడి ఉన్నా...

### మన శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయించాల్సిందే.

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి/సంగారెడ్డి పట్టణంలో జగ్గారెడ్డి,నిర్మల ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిఎల్ఏ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు,మన శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయించాల్సిందేనన్నారు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోవద్దని,ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ పథకాలు అందవ న్నారు.ఓట్ల కోసం,రాజకీయాల కోసం కాకుండా ప్రజలను కాపాడటానికి సర్ ప్రక్రియకు తోడ్పడాలని రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేశారు,నెల రోజుల నుంచి పార్టీ నాయకులు,కార్యకర్తలు చాలా కష్టపడుతున్నారని,సర్ పై 5 సమావేశాలు పెడితే ప్రతి ఒక్క బి ఎల్ ఏ వచ్చారని అభినందించారు,చివరిగా ఆగస్ట్ 2న మరో సమావేశం ఉంటుందని తెలిపారు,రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందని నెల రోజుల నుంచి ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఎస్ ఐ ఆర్ పై జూమ్ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు,ఏ ఒక్క ఓటు మిస్ కావద్దని,బీజేపీ కుట్రలు ఎటు నుంచి ఎటు పోతాయోతెలియదన్నారు.ఎన్నికల సంఘం మోడీ ప్రభుత్వ నేతృత్వంలో పని చేస్తున్నదని ఆరోపించారు,బోనాల పండుగ ఉందని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.ఓటు హక్కు పోతే మళ్ళీ రాదని,మనకి ఓట్లు వేస్తారా లేదా అని ఆలోచన చేయొద్దని తెలిపారు,ఆనాడు రాహుల్ గాంధీకి మాట ఇచ్చాను కాబట్టే ఈ ముదున్నరేళ్ళ మా పార్టీ ప్రభుత్వ, రాజకీయ వ్యవహారాల గురించి మాట్లాడలేదు,నేనేదైనా మాట్లాడాలి అనుకుంటే ఢిల్లీ ట్రైన్ ఎక్కి రాహుల్ గాంధీతో మాట్లాడిన తర్వాతే బయటికి వచ్చి మాట్లాడుతా మనసులో ఒకటి పెట్టుకుని బయట మరొకటి మాట్లాడే వ్యక్తి జగ్గారెడ్డి కాదు,మూడున్నరేళ్ల క్రితం మా పార్టీలో లోపాలు ఉంటే బయట మాట్లాడాను,కార్యకర్తల వ్యవహారం, పార్టీ అంశాలపై అంతర్గతంగా,బహిరంగంగాను చర్చించాను,ఈ మధ్య పిఏసి మీటింగ్ లో అంతర్గతంగా మాట్లాడే విషయాలు కూడా బయటికి వస్తున్నాయని సమావేశానికి పోవడమే మానేశాను,పిఏసి మీటింగ్ కి వెళ్లి ఉంటే పార్టీలో జరుగుతున్న వ్యవహారాలును ఏఐసీసీఇంచార్జి, సీఎం దృష్టికి తీసుకెళ్లేవాన్ని మళ్ళీ నేను మాట్లాడిన అంశాలు బయటకి వచ్చేవి.. అందుకే పోలేదు,ఈ మూడున్నర ఏళ్లుగా ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ రాజకీయ, ప్రభుత్వ వ్యవహారాలను ఎక్కడ బహిరంగంగా,అంతర్గతంగా చర్చించలేదు,ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ 40 మంది కాంగ్రెస్ నేతలను ఢిల్లీకి పిలిచారు..అందులో నాకు ఆహ్వానం అందింది,ఆ సమావేశంలో రాహుల్ గాంధీతో 15 నిమిషాలు మాట్లాడాను,నేను సంగారెడ్డి రాం నగర్ లోని రాం మందిర్ నుంచి విద్యార్థి నేతగా నా రాజకీయ ప్రయాణం మొదలయి నేడు ఢిల్లీలో మీ నివాసానికి వచ్చి మీ ముందు కూర్చునే వరకు సాగిందని చెప్పాను,మీ ముందు ఒక రోజు ఇలా కూర్చొని మాట్లాడాలని అనుకున్నా..ఇప్పుడు మాట్లాడుతున్నా నేను అనుకున్నది సాధించాను అని చెప్పాను,ఏ పార్టీ నుంచి ప్రధాన మంత్రి ఉన్నా అధికారంలో ఉన్నన్ని రోజులే గుర్తుపెట్టుకుంటారని చెప్పా,పదవులతో పని లేకుండా గుర్తు పెట్టుకునే వారిలో మీ కుటుంబమే ఉంటుందని చెప్పా కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని దేశ ప్రజలు చిరకాలం గుర్తి పెట్టుకుంటారని కూడా చెప్పాను,రాహుల్ గాంధీ నన్ను పక్కకి పిలిచి ఓ మాట చెబుతాను వింటావా అని అడిగారు మీకు ఎవరిపై అయిన కోపం ఉంటే మీడియా ముందు మాట్లాడకండి...ఢిల్లీకి వచ్చి నాతో మాట్లాడండి అన్నారు,ఆనాడు రాహుల్ గాంధీకి మాట ఇచ్చాను కాబట్టే ఈ ముదున్నరేళ్ళ మా పార్టీ ప్రభుత్వ, రాజకీయ వ్యవహారాల గురించి మాట్లాడలేదు నేనేదైనా మాట్లాడాలి అనుకుంటే ఢిల్లీ ట్రైన్ ఎక్కి రాహుల్ గాంధీతో మాట్లాడిన తర్వాతే బయటికి వచ్చి మాట్లాడుతా,రాజకీయంగా నాకు మనసులో ఓ కోరిక ఉంది,నాకు ఓ పొలిటికల్ డిజైన్ ఉంది...అది నవంబర్ లో చెబుతా ఈ మూడు నెలల కాలంలో రాజకీయంగా నాకు ఓ క్లారిటీ వస్తుంది,నాకు ఫ్యామిలీ కంటే పబ్లిక్, పాలిటిక్సే ముఖ్యం నేను 24 గంటలపాటు పబ్లిక్, పాలిటిక్స్ గురించే ఆలోచిస్తా అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నియోజవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు,టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్,టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్,నాయకులు కూన సంతోష్ వివిధ మండలాల పార్టీ ప్రెసిడెంట్ లు,బ్లాక్ ప్రెసిడెంట్ లు,ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మారుతి సాగర్ జన్మదిన వేడుకలు

**-- మారుతి సాగర్ సేవలు పాత్రికేయ సమాజానికి స్ఫూర్తి -- లాయక్ పాషా**



**వేములవాడ, జూలై 29 (ప్రజాబలం ప్రతినిధి):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యూ జే హెచ్-143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ జన్మదిన వేడుకలను బుధవారం వేములవాడ ప్రెస్ క్లబ్లో జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మారుతి సాగర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఆయన జర్నలిస్టుల హక్కుల సాధన, అక్రిడిటేషన్ల మంజూరు, సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరంతర కృషిని యూనియన్ వారు కొనియాడారు.తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు జర్నలిస్టుల గొంతుకగా నిలుస్తూ, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కూడా మీడియా ప్రతినిధుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల



అమలు, వృత్తి గౌరవం పెంపు వంటి అంశాల్లో మారుతి సాగర్ కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, సంఘాన్ని బలోపేతం చేయడంలో, ప్రతి పాత్రికేయుడికి న్యాయం జరిగేలా నిరంతరం ఉద్యమాలు చేపట్టడంలో మారుతి సాగర్ ముందుండి నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘం బలమని, ఆ ఐక్యతను కాపాడుతూ టి యు డబ్ల్యూ జే హెచ్-143ను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడంలో ఆయన విశేష కృషి చేస్తున్నారని తెలిపారు.పాత్రికేయుల హక్కుల కోసం మారుతి సాగర్ చేస్తున్న సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమనిపేర్కొంటూ,ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చిరకాలం జీవిస్తూ జర్నలిస్టు సమాజానికి మరింత సేవ చేయాలని జిల్లా కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, ముఖ్య సలహాదారులు కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ రసూల్, ఉపాధ్యక్షుడు సిహెచ్ దేవరాజ్, పంపరి నాగరాజు, ఫహద్, దెబ్బేటి ప్రవీణ్, రాపెల్లి గంగాధర్, సంటి రాజేందర్, షబ్బీర్, బండి రజని, ఆసీమ్, లక్ష్మీనారాయణ, రాము తదితరులు పాల్గొని మారుతి సాగర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# గురుపూర్ణిమ వేడుకల్లో గురువుకు పాదపూజ చేసిన బీజేపీ నాయకులు





**వేములవాడ, జూలై 29 (ప్రజాబలం ప్రతినిధి):** గురుపూర్ణిమ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు తమ చిన్ననాటి ఉపాధ్యాయులు, గురువు సింహాచలం తిరుపతి స్వామి గారిని ఘనంగా సన్మానించి, పాదపూజ నిర్వహించి గురుభక్తిని చాటుకున్నారు.అనంతరం సంత్ శిరోమణి శ్రీ గురు రవిదాస్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువుల మార్గదర్శకత్వం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని, వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రామకృష్ణ, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్, జిల్లా ఎండోమెంట్ సెల్ కన్వీనర్ సత్యనారాయణ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్, డాక్టర్ రవీందర్, రేగుల శ్రీకాంత్, బిల్లా కృష్ణ, హరి, సగ్గు రాహుల్, రాకేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ గోల్కొండ జిల్లా దీపోత్సవ కార్యక్రమం



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** గురు పౌర్ణమి సందర్భంగా సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ జయంతి స్ఫూర్తితో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించిన బీజేపీ గోల్కొండ జిల్లా పధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు గురు పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా ఆధ్వర్యంలో చుడీ బజార్‌లోని సూర్యవంశీ మోచీ సమాజ్ భవన్‌లో సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ స్ఫూర్తిని స్మరిస్తూ ఘనంగా దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు టి. ఉమామహేందర్ హాజరై, గురు రవిదాస్ మహారాజ్ సమానత్వం, సామరస్యం, సేవా భావం మరియు సామాజిక ఐక్యతకు చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ గోల్కొండ జిల్లా కార్యదర్శి (ప్రెస్ ఌ మీడియా) నటరాజ్ నామ్‌ధారి కన్వీనర్‌గా వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో నరసింహ రమేష్ యాదవ్, దేవా జోషి, శ్రీకాంత్, జి. రాము, దీపక్ ప్రశాంత్ వినోద్ ప్రజాపతి, మహేష్ మదారి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు సమాజ ప్రముఖులు పాల్గొన్నారు.

# పాలిమర్స్ నోట్లు రెడీ

ముంబై, జూలై 29, దేశంలో రూ.10, రూ.20 డినామినేషన్‌లో పాలిమర్ నోట్లను ప్రవేశపెట్టాలని కేంద్రం నిర్ణయించింది. 2012లోనే ఈ ఆలోచన చేసినా.. అనేక అవాంతరాలతో అమలు కాలేదు. తాజాగా ఆర్‌బీఐ పాలిమర్ కరెన్సీ ముద్రించాలని నిర్ణయించింది. దీంతో చాలా మందిలో ఇప్పటికే చలామణిలో ఉన్న కాగితపు నోట్లు రద్దు అవుతాయా ఇప్పటికే చలామణిలో ఉన్న కాగితపు నోట్లు రద్దు అవుతాయా ఒక సందేహం ఏర్పడింది. దీనికి కేంద్రం వివరణ ఇచ్చింది. కొత్త నోట్లు వచ్చినంత మాత్రాన పాతవి రద్దు చేయమని స్పష్టం చేసింది. రెండు రకాల నోట్లు కలిసి మార్కెట్‌లో ఉంటాయని తెలిపింది.కొత్త పాలిమర్ నోట్ల ప్రవేశం పాత కాగితపు నోట్ల స్థానాన్ని పూర్తిగా భర్తీ చేసేది కాదు. ప్రస్తుతం చలామణిలో ఉన్న నోట్లు కొనసాగుతాయి. ప్రజలు తమ దగ్గర ఉన్న కాగితపు నోట్లను ఏ మార్పు లేకుండా ఉపయోగించవచ్చు. రెండు రకాల నోట్లు ఏకకాలంలో మార్కెట్‌లో ఉండటంతో ఎలాంటి గందరగోళం లేదా అసౌకర్యం కలగదు. ఇది సాధారణంగా కరెన్సీ మార్పుల్లో జరిగే దశలవారీ విధానమే.నోట్ల మన్నిక పెంచడమే ప్రధాన లక్ష్యంగా కేంద్రం పాలిమర్ నోట్లు ముద్రించాలని నిర్ణయించింది. కాగితపు నోట్లు త్వరగా చిరిగిపోతాయి, మురికి పడతాయి, నీటికి లేదా వాతావరణ పరిస్థితులకు తట్టుకోలేవు. పాలిమర్ మెటీరియల్‌తో తయారైన నోట్లు ఎక్కువ కాలం నిలుస్తాయి. దీనివల్ల ముద్రణ ఖర్చు తగ్గుతుంది, నోట్లు తరచుగా మార్చాల్సిన అవసరం తగ్గుతుంది. ఇది దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలకు దారి తీస్తుంది. 2012లోనే ఇలాంటి ప్రయత్నం జరిగింది. అయితే సాంకేతిక కారణాలతో అప్పుడు అమలు కాలేదు. ఇప్పుడు సాంకేతికత అభివృద్ధి చెందడంతో, అవసరమైన మౌలిక సదుపాయాలు సిద్ధం కావడంతో ఈ నిర్ణయం మళ్లీ ముందుకు వచ్చింది. గత అనుభవాల నుంచి నేర్చుకుని జాగ్రత్తగా కేంద్రం అడుగులు వేస్తోంది.ప్రస్తుతం చేతిలో ఉన్న కాగితపు నోట్లను మార్చాల్సిన అవసరం లేదు. రెండు రకాల నోట్లు చెల్లుబాటు అవుతాయి. కొత్త నోట్లు క్రమంగా మార్కెట్‌లోకి వస్తాయి. దీనివల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదా భయాందోళనలు అవసరం లేదు. ప్రభుత్వం స్పష్టంగా చెప్పినట్టు, ఇది భర్తీ కాకుండా అదనపు ఎంపికగా వస్తోంది.

# సాయిబాబా ఆలయంలో ఆధ్యాత్మిక శోభ...
## గురుపూర్ణిమ వేడుకలకు భక్తుల వెల్లువ



**వేములవాడ, జూలై 29 (ప్రజాబలం ప్రతినిధి):** వేములవాడ పట్టణంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం శ్రీ సాయి గురుపూర్ణిమ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 5.30 గంటలకు కాకడ హారతితో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం ఉదయం 7 గంటలకు గణపతి పూజ నిర్వహించి, శ్రీ సాయిబాబాకు క్షీరాభిషేకం ఘనంగా చేపట్టారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దంపతులు,



ఆలయ చైర్మన్ వారాల దేవయ్య దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ దంపతులు, 25వ వార్డు కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, ఆలయ కార్యవర్గ సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం జరిగిన పుష్పార్చన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప్ రామకృష్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పొలాస నరేందర్, సీఐ వీరప్రసాద్ తదితరులు పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.గురుపూర్ణిమ సందర్భంగా ఆలయంలో రోజంతా ప్రత్యేక పూజలు, క్షీరాభిషేకాలు, పుష్పార్చనలు, భజన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. చుట్టుపక్కల మండలాల నుంచి సుమారు 50 వేల మంది భక్తులు ఆలయానికి చేరుకుని సాయిబాబా దర్శనం చేసుకున్నారు. భక్తుల కోసం 25 వేల మందికి అన్నప్రసాద వితరణను ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించింది.ఈ మహోత్సవాల విజయవంతమైన నిర్వహణకు సహకరించిన దాతలు, సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు, మహిళా సోదరీమణులు, స్వచ్ఛంద సేవకులకు ఆలయ అధ్యక్షుడు వారాల దేవయ్య హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమ నిర్వహణలో శ్రీ శిరిడి సాయిబాబా సేవా సంస్థ అధ్యక్షుడు వారాల దేవయ్య, ఉపాధ్యక్షుడు కోనమ్మగారి నాగరాజు, కార్యదర్శి గంప రాజేందర్, కోశాధికారులు బందారి కుమార్, కూర రమేష్, ఎంజేరి నరసయ్య, రైకసాటి శ్రీనివాస్, పీచర రవీందర్‌రావు, తొగరు వెంకటేష్, నాగుల యాదగిరి, గంప గౌరీశంకర్‌తో పాటు నలిగేటి మల్లేశం, చిట్టి రామారావు, కాసర్ల శ్రీనివాస్, పోకల రాజేందర్, దండు రాజమల్లు శ్రీనివాస్ తదితర భక్తులు విశేషంగా సేవలందించారు.

## గండిపేట్‌సమీపంలో రోడ్డు ప్రమాదం: ఇద్దరు మృతి



రంగారెడ్డి గండిపేట సమీపంలోని కొల్లూరు నియోపోలిస్ 1 ఏ ఎగ్జిట్ వద్ద నిలిపి ఉంచిన లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ సురేందర్ (19), విద్యార్థిని ప్రణీత రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు బొమ్మలరామారం మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రణీత రెడ్డి ఏస్ కళాశాల (ఎల్.బి. నగర్)లో ఇంజినీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతోంది. పోలీసులు సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కాక్ రోచ్ కు నిధులపై ఆరా...

న్యూఢిల్లీ జూలై 29, (న్యూస్ పల్స్) కావలసినంత ఆహారం వచ్చింది. డ్రై ఫ్రూట్స్ ఊహించని విధంగా వచ్చాయి. మెడికల్ కిట్లు.. ఫాస్ట్ ఫుడ్.. డ్రింక్స్.. టెంట్లు.. రాళ్లు.. రప్పలు.. ఇవన్నీ ఆకాశరామన్న పంపించినట్టు పరుగులు పెట్టుకుంటూ వచ్చాయి. అసలు ఇవన్నీ ఎవరిచ్చారు.. ఎక్కడి నుంచి వచ్చాయి.. ఇంత ఖర్చు ఎవరు భరించారు.. అసలు ఆ పార్టీకి ఒక రూపం అంటూ లేదు. కనీసం క్షేత్రస్థాయిలో నిర్మాణం లేదు. కార్యకర్తలు లేరు. కేవలం సోషల్ మీడియా వేదికగా జరిగిన ప్రచారం ద్వారానే ఇంతటి ఉద్యమం పుట్టింది. మరి ఈ ఉద్యమం వెనుక ఉన్నది ఎవరు.. ఇప్పుడు ఈ విషయాలను బయట పెట్టే పనిలో పడ్డారు కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు.కాక్రోచ్ జనతా పార్టీ లో అధికార ప్రతినిధిగా సౌరవ్ దాస్ కొనసాగుతున్నారు. ఈయనకు సంబంధించి బ్యాంక్ ఖాతా వివరాలను దర్యాప్తు సంస్థల అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారికి దిమ్మ తిరిగిపోయే నిజాలు తెలిసిపోయాయి. దీంతో కాక్రోచ్ జనతా పార్టీ వ్యవహారంలో అసలు కోణం వేరే ఉందని తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీ నాయకులు.. జాతీయ వాదులు అనుమానించినట్టుగానే.. దీని వెనక పెద్ద వ్యవహారం సాగిందని.. విదేశీ శక్తులు ఉన్నాయని ఇప్పుడు తెలుస్తోంది.సౌరవ్ దాస్ ఖాతాలో కొన్ని సంవత్సరాలుగా లక్షల డాలర్లు జమవుతున్నాయి. ఆమధ్య ఆయనకు 30 మిలియన్ డాలర్లు ఇచ్చేందుకు ఓ సంస్థ ముందుకు వచ్చిందని సమాచారం. అయితే ఆ డబ్బులు ఆయన ఖాతాలో పడలేదని తెలుస్తోంది. 16 మిలియన్ డాలర్లను నార్వేజియన్ ఏజెన్సీ ఫర్ డెవలప్మెంట్ కో ఆపరేటివ్ నో రాడ్ అనే సంస్థ ఇచ్చినట్టు సమాచారం. 2.4 మిలియన్ డాలర్లను బిల్ ఫౌండేషన్ ఇచ్చినట్టు సమాచారం. తొమ్మిది లక్షల డాలర్లను ఓపెన్ సొసైటీ అనే సంస్థ ఇచ్చినట్టు తెలుస్తోంది.ఈ స్థాయిలో డాలర్ల సొమ్ము రావడంతోనే ఉద్యమాన్ని ఈ స్థాయిలో నిర్వహించగలిగారని జాతీయవాదులు ఆరోపిస్తున్నారు. పైగా ఆయనకు 30 మిలియన్ డాలర్లు ఇస్తామని ఒక సంస్థ ఈమెయిల్ ద్వారా సమాచారం పంపించడం దర్యాప్తు సంస్థల అధికారులను కలవరపాటుకు గురి చేస్తోంది. ఎక్కడో విదేశాల్లో ఉన్న వ్యక్తులు.. ఇక్కడ ఉద్యమాలకు డబ్బు ఇవ్వడం ఏంటనేది అర్థం కావడం. మరోవైపు బొద్దింకలు ఆందోళనలు చేస్తున్నప్పుడు కెనడా వేదికగా కార్యాలపాలు సాగించే ఖలిస్థాన్ వేర్పాటు వాదులు తెర ముందుకు వచ్చారు. ఇండియాలో ఇదే స్థాయిలో ఆందోళనలు చేస్తే భారీగా డబ్బులు ఇస్తామని ప్రకటించారు. దీనినిబట్టి కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనల వెనుక విదేశీ శక్తులు ఉన్నాయని అర్థమవుతోంది.కేవలం డబ్బులు మాత్రమే కాకుండా ఆందోళనలు జరుగుతున్నప్పుడు అక్కడి యువత కోసం భారీగా ఆహారం వచ్చింది. దుస్తులు కూడా వచ్చాయి. ఇక రాళ్లు.. మెడికల్ కిట్లు.. డబ్బుల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇదంతా కూడా విదేశీ శక్తుల కుట్ర అని.. వారి మాయలో పడి మన విద్యార్థులు నాశనం కాకుండా ఉండడానికి ప్రభుత్వం ముందుగానే జాగ్రత్త పడిందని.. విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించిందని జాతీయ వాదులు అభిప్రాయపడుతున్నారు. వచ్చే రోజుల్లో ఈ విచారణ మరింత వేగవంతంగా సాగితే అసలు నిజాలు బయటికి వస్తాయని.. అప్పుడు ముసుగు వీరులు.. కుట్ర వీరులు.. విదేశీ శక్తుల చేతిలో తొత్తులుగా మారిన వారు బయటపడతారని జాతీయవాదులు చెబుతున్నారు.

# సివిల్ సర్వెంట్లపై ఏసీబీ గురి

హైదరాబాద్, జూలై 29, తెలంగాణ అవినీతి నిరోధక శాఖ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎన్నడూ లేని స్థాయిలో అక్రమార్కులైన అధికారులపై సమగ్ర దోపిడీ చిట్టా ను సిద్ధం చేసి విరుచుకుపడుతోంది. గత ప్రభుత్వాల హయాంలో లేదా సురక్షితమైన లొసుగులను వాడుకుని లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నామని భావిస్తున్న అనేక శాఖల అధికారుల పాత ఫైళ్లను ఏసీబీ తిరిగి తోడుతోంది. ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు, ఇంజనీరింగ్ , జీహెచ్ఎంసీ, ఆర్‌టీఏ, పోలీసు శాఖల్లో క్వాసి-జ్యుడీషియల్ , సివిల్ అధికారాలను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు గడించిన ఉన్నతాధికారులను టార్గెట్ చేస్తూ పక్కా ఆధారాలతో దాడులకు రంగం సిద్ధం చేసుకుంది.సాధారణంగా రాష్ట్ర ఏసీబీకి ఐఏఎస్ , ఐపీఎస్ వంటి అఖిల భారత సర్వీసు అధికారులపై దాడులు చేసే అధికారం ఉందా? అనే సాంకేతిక సందేహం కలగడం సహజం. చట్టపరంగా, నిరోధక చట్టం సెక్షన్ 17ం ప్రకారం, ఐఏఎస్,ఐపీఎస్ అధికారులపై విచారణ లేదా దాడులు నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి. అయితే, రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి సంపూర్ణ స్వేచ్ఛను ఇవ్వడంతో పాటు, ముఖ్య కార్యదర్శి స్థాయి నుండి అవసరమైన చట్టబద్ధ ఆమోదాలు ముందస్తుగానే లభిస్తుండటంతో ఏసీబీకి సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి. దీనివల్ల ప్రాథమిక ఆధారాలు ఉన్న ఏ స్థాయి ఉన్నతాధికారి ఇంటిపైనైనా దాడి చేసేందుకు ఏసీబీకి సర్వహక్కులు లభించాయి.ఈ విడత ఏసీబీ వ్యూహం గతంలో కంటే చాలా భిన్నంగా, అత్యంత శాస్త్రీయంగా ఉంది. దాదాపు 65 మందికి పైగా ఉన్నతాధికారుల జాబితాను తయారు చేసిన ఏసీబీ, వారి ఆదాయానికి మించిన ఆస్తుల వివరాలను ఆరు నెలల పాటు నిఘా పెట్టి సేకరించింది. ఆస్తులను బినామీల పేరిట మార్చడం, రియల్ ఎస్టేట్ రంగాలు, విదేశీ ఖాతాల్లోకి మళ్లించడం వంటి సంక్లిష్టమైన నెట్‌వర్క్‌లను ఏసీబీ ఇంటెలిజెన్స్ ఛేదించింది. లంచం తీసుకుంటూ దొరికిపోయే "ట్రాప్" కేసులతో పాటు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసులపైనే ప్రధానంగా దృష్టి సారించడం వల్ల బ్యూరోక్రసీలోని కీలక స్థానాల్లో ఉన్నవారు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.ముఖ్యంగా రెవెన్యూ , ల్యాండ్ సర్వే విభాగాల్లోని క్వాసి-జ్యుడీషియల్ వివాదాలను పరిష్కరించే క్రమంలో అధికారులు వందల కోట్ల విలువైన వివాదాస్పద భూములను అక్రమంగా క్రమబద్ధీకరించిన ఆధారాలు ఏసీబీ చేతికి చిక్కాయి. పాత క్వాసి-జ్యుడీషియల్ ఆర్డర్లను, సివిల్ కాంట్రాక్టుల మంజూరు ఫైళ్లను తిరగదోడుతుండటంతో గతంలో కీలక పదవుల్లో పనిచేసి, ప్రస్తుతం లూప్‌లైన్ లేదా కీలక శాఖల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు కూడా ఈ ముప్పు పొంచి ఉంది. కేవలం క్షేత్రస్థాయి సిబ్బందిపైనే కాకుండా, అవినీతి మూలాలైన ఉన్నతాధికారుల వైపు ఏసీబీ దృష్టి మళ్లడం పరిపాలనా యంత్రాంగంలో పెద్ద ఎత్తున కలకలం రేపుతోంది.

అంతేకాకుండా, ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా నేతృత్వంలో ఈ వ్యవస్థలోనే అంతర్గత ప్రక్షాళ వేగంగా జరుగుతోంది. దాడుల సమాచారం ముందుగానే లీక్ కాకుండా ఉండేందుకు అత్యంత రహస్య బృందాలను రంగంలోకి దించడం, సోదాల సమయాన్ని డిజిటల్ సాక్ష్యాలుగా రికార్డు చేయడం వంటి సంస్కరణలు తెచ్చారు. గడిచిన కొద్ది నెలల్లోనే 190కి పైగా కేసులు నమోదు చేసి 14 ఏళ్ల రికార్డును తిరగరాయడం, ప్రభుత్వంలో రాజకీయ సంకల్పం స్పష్టంగా ఉందనడానికి నిదర్శనంగా మారుతోంది. ఈ క్రాక్‌డౌన్ కేవలం అక్రమార్కులను పట్టుకోవడానికే పరిమితం కాకుండా, రాష్ట్ర పౌర సేవల వ్యవస్థలో ఒక స్పష్టమైన హెచ్చరికను పంపడానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వాలు మారినా, పాత అక్రమాలపై విచారణ తప్పదనే భావన అధికారుల్లో కలిగించడం ద్వారా పరిపాలనలో పారదర్శకత తేగలమని ప్రభుత్వం భావిస్తోంది. రాబోయే రోజుల్లో వెలువడే ఐఏఎస్, ఐపీఎస్‌ల అరెస్టులు లేదా దాడుల వార్తలు తెలంగాణ రాజకీయ, పాలనా వర్గాల్లో మరిన్ని ప్రకంపనలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

# ఐదేళ్లలో 100 శాతం పెరిగిన బిలీయనర్లు

న్యూఢిల్లీ, జూలై 29, (న్యూస్ పల్స్) భారతదేశంలోని అత్యంత సంపన్నుల క్లబ్ ఇప్పుడు మరింత రద్దీగా మారింది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పంచుకున్న డేటా ప్రకారం, అసెస్మెంట్ ఇయర్ 2025-26లో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించిన వ్యక్తుల సంఖ్య 576కి పెరిగింది. ఒజ 2024-25లో ఇదే సంఖ్య 415గా ఉంది. దేశంలో బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదలను ప్రభుత్వం గమనించిందా అనే ప్రశ్నకు సమాధానంగా, ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక లిఖితపూర్వక సమాధానంలో ఈ గణాంకాలను అందించారు.కొన్నేళ్లుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందింది. స్టాక్ మార్కెట్ అనూహ్యంగా పుంజుకోవడం, స్టార్టప్‌ల విస్తరణ, కొత్త కర్మాగారాలు, పరిశ్రమలలో పెట్టుబడులు, డిజిటల్ వ్యాపారాల విస్తరణ, పెరుగుతున్న కార్పొరేట్ లాభాల ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి అత్యంత స్పష్టమైన నిదర్శనం పార్లమెంటులో ప్రభుత్వం ఇటీవల గణాంకాలను సమర్పించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2025-26 అసెస్మెంట్ సంవత్సరంలో 576 మంది వ్యక్తులు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రక టించారు. ఐదు సంవత్సరాల క్రితం 2021-22లో ఈ సంఖ్య కేవలం 142 మాత్రమే. అంటే ఐదేళ్లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సంపాదించే వ్యక్తుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఐటీఆర్‌లలోరూ.100కోట్లులేదాఅంత ˇకంట ˉఎక్కువవార్షికస్థూలఆదాయాన్ని ప్రకటించిన వ్యక్తులను మాత్రమే ప్రభుత్వం లెక్కించింది.

రూ.100 కోట్లకుపైబడిన ఆదాయం ఉన్నవారు

2021-22 ఆర్థిక సంవత్సరంలో 142 మంది

2022-23లో 205 మంది

2023-24లో 395 మంది

2024-25లో 415 మంది

2025-26లో 576 మంది

ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, భారతదేశంలో వేగంగా జరుగుతున్న సంపద సృష్టికి ఇది ఒక సంకేతం. అలాగే ఇది ఆదాయపు పన్ను పరిధిని కూడా బలోపేతం చేస్తుంది.పార్లమెంటులోని ప్రశ్న 'బిలియనీర్ల'ను ప్రస్తావించినప్పటికీ, బిలియనీర్‌కు తమ వద్ద అధికారిక నిర్వచనం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దానికి బదులుగా, దేశంలోని అత్యధిక ఆదాయం సంపాదించేవారికి ప్రత్యామ్నాయంగా, రూ. 100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించే పన్ను చెల్లింపుదారుల ఆదాయపు పన్ను రిటర్న్ డేటాపై ఇది ఆధారపడింది.100 కోట్ల క్లబ్ ఆవిర్భావం ప్రభుత్వానికి ఒక సానుకూల సంకేతంగా కూడా కనిపిస్తోంది. ఎక్కువ ఆదాయ ప్రకటనలు రావడం వల్ల ప్రత్యక్ష పన్ను వసూళ్లు పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల మౌలిక సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు, మూలధన వ్యయాల కోసం ప్రభుత్వానికి మరిన్ని వనరులు సమకూరుతాయి.

# అన్నదాతకు తీపి కబురు..

# సీడ్ మేళా ద్వారా విత్తనాలు

హైదరాబాద్, జూలై 29,ఎల్‌నినో ప్రభావం, వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు సాగుచేస్తున్న రైతులకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం సీడ్ మేళాలు ప్రారంభించింది. సోమవారం నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని 2,604 రైతు వేదికల్లో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడంతో పాటు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ద్వారా ఆరుతడి పంటల సాగుపై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేళాలను రైతులు సద్వినియోగం చేసుకొని నష్టాల నుంచి బయటపడాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు.ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో సరిగ్గా వర్షాలు కురవటం లేదు. ఈ నేపథ్యంలో అన్నదాతలను రక్షించేందుకు, ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సీడ్ మేళాలు నిర్వహిస్తోంది. సోమవారం ప్రారంభమైన ఈ ప్రత్యేక విత్తన మేళా ఈనెల 29 వరకు కొనసాగనుంది. రాష్ట్రంలోని 32 జిల్లాల పరిధిలోని మొత్తం 2,604 రైతు వేదికల్లో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.రైతుల సౌకర్యార్థం ప్రతి రైతు వేదికలో 4 నుంచి 5 ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కౌంటర్లలో కందులు, పెసలు, మినుములు, మక్కజొన్న, జొన్న, కూరగాయలతో పాటు వివిధ ఆరుతడి పంటలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయాధికారులు వెల్లడించారు. కేవలం విత్తనాల పంపిణీయే కాకుండా.. విత్తన మేళాలో పాల్గొంటున్న వివిధ పరిశోధనా సంస్థల నిపుణులు, శాస్త్రవేత్తలు రైతులకు మార్గదర్శనం చేస్తున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్, కృషి విజ్ఞాన కేంద్రాల నిపుణులు స్థానికంగా అందుబాటులో ఉండి పంటల ఎంపిక, సాగు పద్ధతులపై సలహాలు ఇస్తున్నారు.మారుతున్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా.. పరిస్థితులకు తగినట్లుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రాష్ట్ర అగ్రికల్చర్ సెక్రటరీ కె. సురేంద్ర మోహన్ సూచించారు. పాడి రైతులు పశుగ్రాసం కొరత రాకుండా మేత జొన్నను సాగు చేసుకోవాలని, నగర శివారు ప్రాంతాల రైతులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని కోరారు. తద్వారా తక్కువ కాలంలోనే మెరుగైన ఆదాయం పొందవచ్చునని అన్నారు. స్థానిక భౌగోళిక పరిస్థితులు, నేల స్వభావం, నీటి లభ్యత ఆధారంగా ఏఏ పంటలు సాగు చేయాలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఎంపిక చేసుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి, శాస్త్రీయ సాగు విధానాలు అవలంబించడం ద్వారా పెట్టుబడి నష్టాలను పూర్తిగా నివారించవచ్చునని ఆయన స్పష్టం చేశారు.

# ఈ 20 సెగ....

చెన్నై, జూలై 29, (న్యూస్ పల్స్) నీట్ పరీక్షల వివాదం తర్వాత, ఇప్పుడు దేశంలో తదుపరి జెన్ జీ, మధ్యతరగతి ప్రజాగ్రహానికి కేంద్రంగా ఇ20 పెట్రోల్ ఇంధన విధానం మారబోతున్న సూచనలు కనిపిస్తున్నాయి. సాధారణ వాహనదారులు, ముఖ్యంగా డెలివరీ బాయ్స్, ఉద్యోగులు, ద్విచక్ర వాహనదారులు రోజువారీ మైలేజ్ తగ్గిపోవడం, ఇంజిన్ పార్ట్‌లు త్వరగా పాడైపోవడం, నిరంతర రిపేర్ల వల్ల ఖర్చులు పెరగడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ ఆగ్రహం నెమ్మదిగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపైకి, ముఖ్యంగా రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వైపునకు మళు తోంది.ఈ వివాదంలో గడ్కరీ సొంత ప్రయోజనాలు, ఆయన కుటుంబ లాభాలు దాగి ఉన్నాయంటూ సామాజిక మాధ్యమాల్లో డిజిటల్ , ంఏ డీప్‌ఫేక్ వీడియోలతో కూడిన ప్రచారం ఊపందుకుంది. అయితే, దీనిపై నితిన్ గడ్కరీ బాంబై హైకోర్టును ఆశ్రయించారు. ఇథనాల్ బ్లెండింగ్ ప్రోగ్రామ్ అనేది కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని విధానమని, రోడ్డు రవాణా శాఖ మంత్రిగా తనకు అందులో ఎలాంటి వ్యక్తిగత లేదా విధానపరమైన స్వార్థ ప్రయోజనాలు లేవని గడ్కరీ కోర్టులో స్పష్టం చేశారు. తన ప్రతిష్టకు భంగం కలిగించే దుష్ప్రచారాన్ని, డీప్‌ఫేక్ కంటెంట్‌ను తొలగించేలా మెటా, ఎక్స్, గూగుల్ సంస్థలపై సివిల్ దావా వేసేందుకు హైకోర్టు అనుమతి కూడా లభించింది.ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా ఇ20 వల్ల ఇంజిన్లకు ప్రమాదం లేదని, మైలేజ్‌లో కోత కేవలం 3 నుండి 5 శాతమేనని సర్ధిచుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయి అనుభవాలు భిన్నంగా ఉన్నాయన్నది వినియోగదారుల వాదన. ప్రత్యేకించి 2023 కంటే ముందు తయారైన లేదా ఇ20-కాంపాటిబిలిటీ లేని వాహనాలలో ఫ్యూయల్ లైన్లు, కార్బొరేటర్లు, రబ్బర్ సీల్స్ త్వరగా పాడవుతున్నాయని వాహనదారులు ఆరోపిస్తున్నారు. దీనికితోడు బంకుల్లో సాధారణ పెట్రోల్ ఇ10 లేదా ప్యూర్ పెట్రోల్ ప్రత్యామ్నాయంగా లభించకపోవడం లేదా ఎక్కువ ధరకు అందుబాటులో ఉండటం మధ్యతరగతి జేబులపై అదనపు భారాన్ని మోపుతోంది.మహారాష్ట్ర రాజకీయ పరిణామాలు, మంత్రుల రాజీనామాల వార్తల వల్ల ఈ వివాదం కొంతకాలం పక్కదారి పట్టినట్లు అనిపించినా, స్థానికంగా నిరసన జ్వాలలు చల్లారలేదు. దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ప్రారంభమైన ఆందోళనలతో పాటు, పార్లమెంట్ ముట్టడికి రవాణా సంఘాలు పిలుపునిచ్చాయి. రోజువారీ వాహనాలపై ఆధారపడే యువత, ఉద్యోగులతో కూడిన జెన్ జీ నెట్‌వర్క్ సామాజిక మాధ్యమాల్లో దీనిపై పెద్ద ఎత్తున డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. నీట్ వివాదంలో మాదిరిగానే యువత వీధుల్లోకి వస్తే, అది కేంద్రానికి కోలుకోలేని దెబ్బగా మారే ప్రమాదం ఉంది. గతంలో కీలక సమస్యలు ఎదురైనప్పుడు మంత్రులపై రాజీనామా ఒత్తిడి పెరిగినట్లే, ఈ ఇంధన వివాదంలోనూ ప్రతిపక్షాలు, ఉద్యమకారులు గడ్కరీ టార్గెట్‌గా వ్యూహాలు రచిస్తున్నారు. . క్షేత్రస్థాయి అసంతృప్తికి తగిన పరిష్కారం చూపకపోతే, ఇది గడ్కరీకి మరియు మోదీ ప్రభుత్వానికి తీవ్రమైన రాజకీయ సంక్షోభాన్ని తెచ్చిపెట్టవచ్చు.ఈ వివాదాన్ని కేవలం దుష్ప్రచారం, పెట్రోలియం లాబీ కుట్ర"గా కొట్టిపారేయడం ద్వారా ప్రభుత్వం ఈ నిరసనలను ఆపడం కష్టం. పాత వాహనదారులకు అవసరమైన సాంకేతిక మద్దతు ఇవ్వడం లేదా పెట్రోల్ బంకుల్లో ప్యూర్ పెట్రోల్, ఇ10 ఆప్షన్లను సరసమైన ధరకు అందుబాటులో ఉంచడం వంటి సానుకూల చర్యలు తీసుకోవాలి. లేకపోతే, ఈ ఇ20 వివాదం డిజిటల్ స్పేస్ నుండి నేరుగా వీధుల్లోకి చేరి పెద్ద రాజకీయ ఉద్యమంగా రూపాంతరం చెందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్రమే వేగంగా స్పందించాల్సి ఉంది.

# హెచ్ఎండీఏ సరికొత్త మాస్టర్ ప్లాన్..

# చిరు వ్యాపారుల కోసం వెండర్ జోన్లు

హైదరాబాద్, జూలై 29, హైదరాబాద్ నగరంలో చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న చిన్న చిన్న ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా కాపాడేందుకు, వాటి ద్వారా ఆదాయం పొందేందుకు హెచ్ఎండీఏలోని హుమ్డా సరికొత్త ప్రణాళిక రూపొందించింది. అక్రమ ఆక్రమణలను అరికట్టడంతో పాటు ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ఈ స్థలాల్లో వెండర్ జోన్లు ఏర్పాటు చేసి షాపులు నిర్మించాలని నిర్ణయించారు. మొదటి దశలో అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న స్థలాల్లో ఈ వెండర్ జోన్లను అభివృద్ధి చేయనున్నారు. ఇక్కడ షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు అద్దెకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి శాశ్వత ఆదాయం సమకూరుతుందని అధికారులు భావిస్తున్నారు.

హైదరాబాద్ నగరంలో ఆక్రమణల బారిన పడుతున్న చిన్నచిన్న ప్రభుత్వ స్థలాలను పరిరక్షించడంతో పాటు వాటి ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూర్చే దిశగా హెచ్ఎండీఏ పరిధిలోని హుమ్డా కీలక నిర్ణయం తీసుకుంది.

నగరంలోని ప్రధాన చౌరస్తాలు, రోడ్ల సమీపంలో నిరుపయోగంగా ఉన్న చిన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి, వాటిని ఆధునిక వెండర్ జోన్ల రూపంలో అభివృద్ధి చేయాలని భావిస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధుల్లోని పలు ప్రాంతాలలో ఈ సరికొత్త ప్రణాళికను అమలు చేయడానికి అధికారులు పకడ్బందీ సన్నాహాలు చేస్తున్నారు.నగరంలో చాలా చోట్ల ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలు, ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమించుకుని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండగా.. ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హుమ్డా అధికారులు చక్కని ప్రణాళిక సిద్ధం చేశారు. ఆయా స్థలాల్లో చిన్నచిన్న శాశ్వత షాపులు నిర్మించి వాటిని రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు అద్దెకు కేటాయించనున్నారు. దీనివల్ల ఆ ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు ప్రభుత్వ భూములు కబ్జాదారుల నుంచి సురక్షితంగా ఉంటాయి. అంతేకాకుండా చిరు వ్యాపారులకు శాశ్వత ఉపాధి లభించి వారి జీవనోపాధి మెరుగుపడుతుంది.ఈ ప్రత్యేక ప్రాజెక్ట్‌లో భాగంగా మొదటి దశలో నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ముఖ్యంగా అమీర్ పేట జంక్షన్, సత్యం థియేటర్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా వాహనాల పార్కింగ్, చిన్న డబ్బాలు, తోపుడు బండ్ల వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనివల్ల నిత్యం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో తొలి విడతగా అమీర్ పేట ప్రాంతంలోనే అధికారికంగా వెండర్ జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులతో షాపులను నిర్మించి చిరు వ్యాపారులకు కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి క్రమం తప్పకుండా అద్దెల రూపంలో ఆదాయం సమకూరుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.మొదటి దశ ప్రయోగం విజయవంతమైన తర్వాత నగరంలోని జీహెచ్ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ పరిధుల్లో ఉన్న మిగతా ప్రధాన చౌరస్తాలు, రోడ్ల పక్కన ఉన్న ఖాళీ స్థలాలను కూడా ఇదే పద్ధతిలో అభివృద్ధి చేయాలని హుమ్డా ప్రణాళిక రూపొందించింది. స్థానిక ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారుల సహకారంతో ఈ సర్వేను వేగవంతం చేస్తున్నారు. అనధికార ఆక్రమణలను తొలగించి పారదర్శకమైన విధానంలో అర్హులైన చిరు వ్యాపారులకే ఈ షాపులను కేటాయించనున్నారు.

దీనిద్వారా ప్రభుత్వ స్థలాలకు శాశ్వత రక్షణ లభించడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అదనపు ఆదాయం సమకూరుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# కారులో మంటలు




హైదరాబాద్ పివి నరసింహా రావు ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 278 దగ్గర కారులో మంటలు చెలరేగాయి. వెంటనే రాజేంద్రనగర్ పోలీసులు స్పందించి నిమిషాల్లో మంటలను అదుపు చేసారు. ఘటనలో కారులోని వారు సురక్షితంగా బయటపడ్డారు. ఎవరికీ ఏమీ కాలేదు. కొద్ది సేపట్లలోనే ట్రాఫిక్ ను క్రమబద్ధం చేసారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు చేర్చిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం రాత్రి షేక్పేట్లో ఓ కార్యక్రమానికి హాజరై తిరిగి వస్తుండగా రోడ్డుపక్కన సుమారు ఆరేళ్ల బాలుడు ఏడుస్తూ కనిపించాడు. వెంటనే వాహనం ఆపి బాలుడిని ఆరా తీయగా, ఇంటి నుంచి తప్పిపోయినట్లు గుర్తించారు.

దీనిపై ఎమ్మెల్యే వెంటనే టోలిచౌకి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని బాలుడి వివరాలు సేకరించి అతని తల్లిదండ్రులను గుర్తించి క్షేమంగా అప్పగించారు. తని తల్లిదండ్రులను గుర్తించి క్షేమంగా అప్పగించారు.

## జెడ్ చెరువు తండా లో వర్షాలకు కూలిన ఇంటి గోడ...





**నిజాంపేట్ మండల ప్రజాబలం ప్రతినిధి:** నిజాంపేట మండల పరిధిలో జడ్ చెరువు తాండ గ్రామంలో నిన్నటి నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన రమావత్ చిల్లి మంతులాల్ యొక్క ఇల్లు గోడ కూలిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదు. కానీ బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని బాధితురాలు అధికారులను వేడుకుంది.

# కల్వకుంట లో విత్తన మేళ



**నిజాంపేట్ మండల ప్రజాబలం ప్రతినిధి:** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట రైతు వేదిక లో బుధ వారం సీడ్ మేళ మరియు ఆయిల్ పామ్ పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయిల్ పామ్ పంట ను పండించడం ద్వారా రైతులు నిర్ణీత ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు వివరించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ పంట కు అధిక మొత్తంలో సబ్సిడీలు ఇస్తుండడం ,అలాగే నిజాంపేట మండలంలోని చెల్మెడ గ్రామ శివారులో ఆయిల్ పామ్ నర్సరీ ఉండడం అలాగే సిద్దిపేట జిల్లా నేర్మెట్ట నందు ఆయిల్ ఫామ్ రిఫైనరీ ప్రారంభం కావడం లాంటి సదవకాశాలను పరిగణలోకి తీసుకొని రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ పామ్ పంట ను సాగు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి , వ్యవసాయ విస్తీర్ణాధికారి మౌనిక, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ రైతులు నేరెళ్ల కిష్టయ్య, రామచంద్ర రెడ్డి ,మాధవరెడ్డి , నరసింహారెడ్డి,ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరంలో ఘనంగా గురు పౌర్ణిమ వేడుకలు

## బర్కత్ పుర రాఘవేంద్ర స్వామి మఠం లో భక్తి పారవశ్యం లో మునిగి తేలిన భక్తులు









హైద్రాబాద్ జులై 29 ;గురు పౌర్ణమి పురస్కరించుకొని హైదరాబాద్ జంట నగరాల్లో గల రాఘవేంద్ర స్వామి మఠాలు, సాయిబాబా మందిరాల్లో గురుపూర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. బర్కత్ పురా లోని రాఘవేంద్ర స్వామి మఠంలో ఉదయం నుండి భక్తులు భారులు తీరి స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ధ్యానం,సుప్రభాతం,మానసిక మెట్లో స్తవం,అనుగ్రహ సందేశం మొదలగు కార్యక్రమాలునిర్వహించారు. ఈ సందర్భంగా దాస ప్రాజెక్టు మంత్రాలయం కు చెందిన కె అప్పన్నా చార్యులు ఆధ్వర్యంలో భజన, కార్యక్రమాలు కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్ అనిల్ కుమార్ రామంతపూర్ మఠం మేనేజర్ రమేష్ చారి తదితరుల పరిరక్షణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

# విజయవాడలో సిపిఎం నిరసన ర్యాలీ

విజయవాడఢిల్లీలో సీపీఐ(ఎం) ప్రధాన కార్యాలయంలోకి పోలీసులు దౌర్జన్యంగా చొరబడి, విద్యార్థి నాయకురాలు ఐషే గోష్ను అక్రమంగా అరెస్ట్ చేసేందుకు చేసిన యత్నాన్ని ఖండిస్తూ... బీసెంట్ రోడ్లో సీపీఐ(ఎం) విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా ఉద్దేశించి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మాట్లాడారు. బిజెపి ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఖండించారు. విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# పాపం... సీఎస్...

# గెస్ట్ హౌస్, బంధువుల ఇళ్లలో మకాం...

హైదరాబాద్, జూలై 29, రాష్ట్ర ప్రభుత్వంలో అత్యున్నత అధికార పదవి అయిన చీఫ్ సెక్రటరీ హోదా ఎంతో గౌరవప్రదమైనది మరియు కీలకమైనది. వివిధ ప్రభుత్వ విభాగాలన్నింటికీ అధిపతిగా వ్యవహరించే సీఎస్, ముఖ్యమంత్రి అందుబాటులో లేనప్పుడు కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను నిర్వహిస్తారు. అయితే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజుకు ప్రస్తుతం అధికారిక నివాసం అందుబాటులో లేకపోవడం సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. సుదీర్ఘకాలం కేంద్ర సర్వీసుల్లో సేవలందించిన ఆయనకు హైదరాబాద్ నగరంలో సొంతిల్లు లేదు. దీంతో ఈ నెల 1వ తేదీన సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయనకు నివాస ఇబ్బందులు తప్పడం లేదు. మొదట్లో బంధువుల ఇళ్లలో తలదాచుకున్న ఆయన, ప్రస్తుతం లోక్‌భవన్ సమీపంలోని దిల్‌ఖుషా గెస్ట్ హౌజ్‌కు మారువలసి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని తానై వ్యవహరించే ముఖ్య కార్యదర్శికి సరైన వసతి కరువవడం, తాత్కాలిక గెస్ట్ హౌజ్‌లలో కాలం వెళ్లదీయాల్సి రావడం పరిపాలనా వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది.ప్రభుత్వం అధికారికంగా చీఫ్ సెక్రటరీ కోసం హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్‌లో ఒక విశాలమైన బంగళాను నిర్మించి కేటాయించింది. రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో రాజీవ్‌శర్మ, ఆ తర్వాత ఎస్‌కే జోషి వంటి సీనియర్ అధికారులు ఈ అధికారిక నివాసంలోనే తమ కుటుంబాలతో కలిసి నివసించారు. అయితే ఆ తర్వాత వచ్చిన సోమేశ్ కుమార్ అత్తాపూర్‌లోని తన సొంతింట్లో ఉండగా, శాంతికుమారి ప్రశాసన్ నగర్‌లోని స్వగృహంలో ఉన్నారు. ఆ తరువాత బాధ్యతలు నిర్వర్తించిన రామకృష్ణారావు కూడా ఈ బంగళాను ఉపయోగించలేదు. ఇలా దాదాపు ఐదారేండ్లుగా ఈ అధికారిక క్వార్టర్ ఖాళీగా ఉండటంతో, దాన్ని ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన క్యాంప్ ఆఫీసు అవసరాల కోసం వాడుకుంటున్నారు. ప్రస్తుతం ఆ బంగళాలో మంత్రికి సంబంధించిన మినిస్టీరియల్ సిబ్బంది ఉంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంత్రులందరికీ ప్రత్యేకంగా క్వార్టర్లు కేటాయించినప్పటికీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాటిని తీసుకోకుండా సొంతింట్లో ఉంటున్నారు.మంత్రులకు ప్రభుత్వం నివాస వసతులు కల్పించినప్పటికీ, కేటాయించిన క్వార్టర్లలో కాకుండా ఇతర అధికారిక భవనాలను తమ అవసరాలకు వాడుకోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కుందన్‌బాగ్‌లోని సీఎస్ బంగళా గత ఐదేళ్లుగా ఖాళీగా ఉండటంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దానిని ఆక్రమించుకున్నట్లుగా పరిస్థితి తయారైంది. ప్రస్తుతం సంజయ్ జాజుకు నగరంలో సొంత ఇల్లు లేదని, ఆయన బంధువుల ఇళ్లు, గెస్ట్ హౌస్‌ల చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిసినప్పటికీ మంత్రి ఆ భవనాన్ని ఖాళీ చేయకపోవడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వంటి అత్యున్నత స్థాయి అధికారిక హోదా ఉన్న వ్యక్తికి సర్కారు బంగళా అందుబాటులో లేకపోవడం కేవలం ఒక గృహ సమస్య మాత్రమే కాదని, ఇది ఒక రకంగా ప్రభుత్వ వ్యవస్థలో నెలకొన్న సమన్వయ లోపానికి నిదర్శనమని సచివాలయ ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు. అత్యున్నత అధికారిక హోదా ఉన్న వ్యక్తి నివాసం కోల్పోవడం ప్రభుత్వానికి పరోక్షంగా ఇబ్బందికర పరిణామంగా మారుతోంది.మంత్రులకు మరియు ఉన్నతాధికారులకు ఇళ్ల కేటాయింపుల విషయంలో నేరుగా ముఖ్యమంత్రి తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితిని గమనించినప్పుడు, అత్యున్నత అధికారి ఎదుర్కొంటున్న నివాస సమస్యను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి హెడ్‌గా వ్యవహరించే చీఫ్ సెక్రటరీ అవసరాలను గుర్తించి, కుందన్‌బాగ్‌లోని అధికారిక బంగళాను తక్షణమే ఆయనకు కేటాయించాల్సిన బాధ్యత పెద్దల మీద ఉంది. దాదాపు నాలుగు వారాలుగా సీఎస్ ఎక్కడ ఉంటున్నారనే కనీస సమాచారం కూడా చాలామంది ఐఏఎస్ అధికారులకు పూర్తిగా తెలియకపోవడం గమనార్హం. కేవలం తాత్కాలిక బసల మీద ఆధారపడటం వల్ల అధికారిక విధులకు కూడా ఆటంకం కలిగే అవకాశం ఉంది. ఈ అంశంపై ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకుని, బంగళాను ఖాళీ చేయించి చీఫ్ సెక్రటరీకి అప్పగిస్తారా లేక వేరే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తారా అనేది ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ మరియు అధికార వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్న ప్రధాన విషయంగా మారింది.రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి గుండెకాయ లాంటి సచివాలయంలో చీఫ్ సెక్రటరీ పాత్ర అత్యంత కీలకం. అలాంటి కీలక పదవిలో ఉన్న వ్యక్తికి నగరంలో శాశ్వత నివాసం లేకపోవడం, ప్రభుత్వం కేటాయించిన అధికారిక బంగళా కూడా అన్యాక్రాంతం కావడం పరిపాలనా వైఫల్యానికి అద్దం పడుతోంది. సీఎస్‌కు అఫీషియల్ రెసిడెన్సీ లేకపోవడం వల్ల విదేశీ లేదా అంతరాష్ట్ర ప్రతినిధులు కలిసే సందర్భాల్లోనూ ప్రొటోకాల్ పరమైన ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాలు ప్రజాప్రతినిధుల వ్యక్తిగత క్యాంప్ ఆఫీసులుగా మారడం సరికాదనే అభిప్రాయాలు మేధావి వర్గాల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ సున్నితమైన అంశాన్ని తీవ్రంగా పరిగణించాలి. సీఎస్ సంజయ్ జాజు ఎదుర్కొంటున్న ఈ గృహ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ఆయన గౌరవానికి తగిన విధంగా అధికారిక బంగళాను వెంటనే ఆయన హ్యాండోవర్ చేసేలా చూడాలి. లేనిపక్షంలో ప్రభుత్వంలో ఉన్నతాధికారుల పట్ల అనుసరిస్తున్న తీరుపై మరింత వ్యతిరేకత వచ్చే అవకాశం లేకపోలేదు.

# 32వ వార్డులో సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

## త్వరితగతిన పరిష్కరిస్తామని చైర్మన్ యూనుస్, కమిషనర్ ప్రభాకర్ హామీ



**జహీరాబాద్, జూలై 29 ప్రజాబలం ప్రతినిధి:** జహీరాబాద్ మున్సిపల్ ప,అరిధిలోని 32వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ చైర్మన్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, స్థానిక కౌన్సిలర్ సుజిత విశ్వేశ్వర్‌తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వార్డులోని పలు కాలనీల్లో పర్యటించిన వారు తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం తదితర సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను శ్రద్ధగా విన్న చైర్మన్ యూనుస్, కమిషనర్ ప్రభాకర్ సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించడమే తమ లక్ష్యమని, వార్డులో అభివృద్ధి పనులను వేగవంతం చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

## ఎంత దూరం లో నైనా పని చేయడానికి సిద్ధం గా ఉండాలి....

# యువ ఉద్యోగులకు జగ్గారెడ్డి సూచన

తాను ఐదేళ్ల వయస్సు ఉన్నప్పుడు అమ్మ నర్స్ గా జిల్లా లోని మారుమూల ప్రాంతాల్లో ఎలా పనిచేసేదో.. రవాణా సౌకర్యాలు సరిగా లేని ఆరోజుల్లో ఎలా విధులకు హాజరయ్యేధో వివరించిన జగ్గారెడ్డి. ఈరోజుల్లో ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు మారుమూల ప్రాంతాల్లో పనిచేయడానికి ఇష్టపడటం లేదని, తమకు దగ్గరగా ఉన్న టౌన్ లోనో, ఊరిలోనో పోస్టింగ్ ల కోసం పైరవీలు చేస్తున్నారని అన్నారు. ఉద్యోగం ప్రారంభించిన తొలినాళ్ళ లో మారుమూల ప్రాంతాల్లో పని చేయాలని, తద్వారా కొత్త అనుభవాలు వస్తాయని, ఆ అనుభవాలు వారి ఉద్యోగ జీవితం లో ఉపయోగపడతాయని జగ్గారెడ్డి హితవు పలికారు. జగ్గారెడ్డి అమ్మ జమాయమ్మ ఆరోజుల్లో ఎలా పని చేసేదొ వివరించారు

# శ్రీ పాలకుర్ల శివయ్య గౌడ్ ఫౌండేషన్ ఆద్వర్యం లోఇంటింటా శ్రీమద్భగవద్గీత పంపిణీ



చౌటుప్పల్ జులై 29 ;శ్రీ పాలకుర్ల శివయ్య గౌడ్ ఫౌండేషన్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటాశ్రీమద్భగవద్గీత పంపిణీ కార్యక్రమాన్ని ప్రముఖ సాహితీ వేత్త బడుగు శ్రీరాములు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని సంక్లిష్టంగా ఉన్న వేదాలను నాలుగు వేదాలుగా విభజించి విభజించి మహాభారత, శ్రీమద్ భాగవతం, మరియు 18 మహా పురాణాలను రచించి విశ్వ మానవాళికి వేగుచుక్క గా నిలిచిన శ్రీమద్ వ్యాసభగవానుడు జన్మించిన గురు పూర్ణిమ ను పురస్కరించుకొని ఇంటింటా శ్రీమద్ భగవద్గీత పుస్తక ప్రసాదాన్ని వెయ్యి కుటుంబాలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షత వహించినఫౌండేషన్ చైర్మన్ శ పాలకుర్ల మురళి గౌడ్ మాట్లాడుతూ సత్యాన్ని, ఆధ్యాత్మిక ధర్మ జీవనాన్ని పాటించుటకు తప్పనిసరిగా శ్రీ భగవద్గీతను ప్రతినిత్యం పఠించాలని అన్నారు. శ్రీ భగవద్గీత మానవ జీవనయానానికి దీపస్తంభవని పేర్కొన్నారు. ఋషులు రూపొందించిన ధర్మమే ఈ విశ్వానికి ఆధారపీఠమని తెలిపారు.

కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు యువకులు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఎస్ఐఆర్ కార్యక్రమంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు,బుధవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు,పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల నుంచి సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను నిర్దేశిత గడువులోగా పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు,బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు,ఏఈఆర్‌వోలు,సూపర్‌వైజర్లు తప్పనిసరిగా ర్యాండమ్‌గా క్రాస్ వెరిఫికేషన్ చేయాలని సూచించారు,పరిశీలనలో ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దాలని,అనంతరం కూడా తప్పిదాలు బయటపడితే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై బాధ్యత నిర్ధారించి చర్యలు తీసుకుంటామన్నారు,భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు,అన్ని స్థాయిల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని తెలిపారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు సగటున 76.90 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తయిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా నారాయణఖేడ్ -- 87.66 శాతం, ఆందోల్ -- 86.23 శాతం, జహీరాబాద్ -- 80.36 శాతం, సంగారెడ్డి -- 77.47 శాతం, పటాన్‌చెరు -- 62.78 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని వెల్లడించారు,నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు,ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ సంగీత, ఈఆర్‌వోలు,ఏఈఆర్‌వోలు,ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



# మర్పల్లి సాయి బాబా మందిరంలో గురు పౌర్ణమిదినోత్సవం లో వేలాది జనం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జులై 29 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి సాయి బాబా మందిరంలో వేలాది భక్తులలో కొలువైయున్న స్వామికి పూజలు అర్చనలు సమర్పించిన వేలాది భక్తజనం భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శిస్తున్నారు అని శివ సంతోషం వ్యక్తపరిచారు సాయి నా తు నీ మందిరం అందమైన పుష్పగుచాలతో అరుదైన ఆకర్షించే విద్యుత్ దీపాలతో తలతల మెరిసిపోయే సుందరమైన స్వామివారి దివ్య రూపం దర్శించుకున్న వేలాది భక్తజనం స్వామివారి మందిరంలో సంతోషం సమాధానం ఆధ్యాత్మిక ప్రశాంతత భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న ప్రజలు గురుపూజ దినోత్సవం సందర్భంగా స్వామివారి సన్నిధిలో ఘనంగా పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించినట్టు తెలిపారు స్వామి వారి సన్నిధిలో భక్తజనులు కోలాటాలు నృత్యాలు సంకీర్తనలతో దేవుని సన్నిధిలో ప్రశాంతంగా గడిపినట్టు తెలిపారు



# మేరా యువ భారత్ ఆధ్వర్యంలో "నషా ముక్త్ యువ -- వికసిత్ భారత్" జిల్లా స్థాయి పోటీలు విజయవంతం




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని లిమేరా యువ భారత్ (వీ దీష్టుతీఫ్), హైదరాబాద్ జిల్లాలి నిర్వహించిన లి"నషా ముక్త్ యువ -- వికసిత్ భారత్" జిల్లా స్థాయి పోటీలులి మంగళవారం ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నాంపల్లి లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

ఈ సందర్భంగా లిసంగీతం, నృత్యం, వీధి నాటకం, కవితా రచన, నినాద రచన, చిత్రలేఖనం, ఉపన్యాసం (డిక్లమేషన్), రీల్ మేకింగ్‌లి విభాగాలలో పోటీలు నిర్వహించగా, హైదరాబాద్ జిల్లాలోని పలు కళాశాలల నుంచి యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువతలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ "వికసిత్ భారత్" లక్ష్య సాధనలో యువత భాగస్వామ్యం అనే సందేశాన్ని ఈ పోటీల ద్వారా విస్తృతంగా చాటిచెప్పారు.




కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, ఇటువంటి వేదికలు యువతలో ప్రతిభను వెలికితీయడమే కాకుండా ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత ఇటువంటి కార్యక్రమాల్లో తరచుగా పాల్గొని తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

పోటీలకు డా. శోభారాణి ప్రిన్సిపాల్, ప్రగతి డిగ్రీ కళాశాల, డా. నాగలక్ష్మి ,సరోజినీ నాయుడు వనితా మహిళా విద్యాలయంప్రొఫెసర్ మధురిమ శ్రీ కేశవ్ మెమోరియల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్), శ్రీమతి ఉదయశ్రీ ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల), ప్రొఫెసర్ భగవంతి కల్చరల్ కమిటీ సభ్యురాలున్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.కార్యక్రమ వేదిక నిర్వహణను రాష్ట్రపతి పురస్కార గ్రహీత శ్రీ మనోజ్ ఖన్నా సమర్థవంతంగా నిర్వహించారు.

అన్ని విభాగాల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. ప్రతి విభాగంలో ప్రథమ స్థానం సాధించిన విజేతలు రాష్ట్ర స్థాయి "నషా ముక్త్ యువ -- వికసిత్ భారత్" పోటీలలో హైదరాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నారు.

మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం, యువతలో సృజనాత్మకత, సామాజిక చైతన్యం మరియు దేశాభివృద్ధి పట్ల బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో మేరా యువ భారత్ ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు "ఈ కార్యక్రమం నిర్వాహకులు హైదరాబాద్ జిల్లా యువజన

# యువకుడు ఆత్మహత్యాయత్నం సకాలంలో స్పందించిన 108 సిబ్బంది



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి జూలై 29:**సత్తుపల్లి మండలం సిద్ధారం గ్రామానికి చెందిన పొట్లూరు వేణు (25) కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 అంబులెన్స్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

ఈఎంటి గొల్లమందల కృష్ణ, పైలట్ కట్టం మహేష్ ఇంటి వద్దకు చేరుకోగా, బాధితుడి ఇంట్లోకి వెళ్లేందుకు సరైన దారి కూడా లేకపోయినా చొరవతో అతడిని బయటకు తీసుకువచ్చి 108 అంబులెన్స్‌లో ఎక్కించారు. మార్గమధ్యంలో ప్రాథమిక చికిత్స అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు.

సకాలంలో స్పందించి బాధితుడిని ఆసుపత్రికి చేర్చిన సత్తుపల్లి 108 సిబ్బంది సేవలను ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్, ఖమ్మం జిల్లా 108 మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్ అభినందించారు.

## ప్రజల ముంగిటకు కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు..
## 'అభివృద్ధి సంక్షేమానికి రెండేళ్ల నమ్మకం.. కూటమి ప్రభుత్వం'
## కరపత్రాలతో ఇంటింటా ప్రచారం.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య

నందిగామ: కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరిస్తూ రూపొందించిన 'అభివృద్ధి?సంక్షేమానికి రెండేళ్ల నమ్మకం.. కూటమి ప్రభుత్వం' కరపత్రాలను నందిగామ పట్టణం పెద్ద మసీదు సెంటర్, కుమ్మరి బజార్ ప్రాంతాల్లో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు కూటమి నేతలతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు ప్రజలను నేరుగా కలుసుకుని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.గత ప్రభుత్వ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలకు తిరిగి ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరుగుతోందని ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య గారు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.'ప్రజలే కుటుంబం.. ప్రజా సంక్షేమమే లక్ష్యం' అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో నందిగామ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తంగిరాల సౌమ్య గారు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, కూటమి నేతలు, కార్యకర్తల సహకారంతో నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

# కాసాల గ్రామంలో న్యాయ అవగాహన కార్యక్రమం




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జాతీయ న్యాయ సేవధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా అధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి సౌజన్య హత్నూర్ మండలం కాసాల రైతు వేదికలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది,ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య ముఖ్య అతిథిగా పాల్గొని రైతులు,మహిళలు, గ్రామస్థులకు న్యాయపరమైన అంశాలపై అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా ఆమె నాల్సా జాగృతి పథకం గురించి వివరిస్తూ,గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ న్యాయ హక్కులను తెలుసుకొని అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు, మధ్యవర్తిత్వ సేవలు మరియు ఇతర న్యాయ సేవలను పొందవచ్చని తెలిపారు,ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని, మహిళలు, చిన్నారులు, వృద్ధులు,దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన వర్గాలు తమకు చట్టపరంగా కల్పించిన హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.

అలాగే రైతు వేదికలలో నిర్వహిస్తున్న విత్తన మేళా ప్రాముఖ్యతను వివరించి, ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలను వినియోగించడం, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించడం, ఆధునిక సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని రైతులకు సూచించారు.

వివాదాలు తలెత్తినప్పుడు కోర్టులను ఆశ్రయించడంతో పాటు,సాధ్యమైనంత వరకు మధ్యవర్తిత్వం,లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలను వినియోగించుకోవాలని కోరారు. ప్రజలు న్యాయ సేవల కోసం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి సౌజన్య,మండల రెవెన్యూ అధికారి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, గ్రామస్థులు మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై సర్కార్ ఆస్పత్రుల్లో కంటి వైద్య సేవలు మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 29 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్య సేవలను బలోపేతం చేసేందుకు, ప్రముఖ "ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ "( ఎల్వి పీ ఈ ఐ )తో భాగస్వామ్యం కానున్నట్లు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రకటించింది, ప్రజలందరికీ సులభంగా, కంటి వైద్యంఅందించడమే లక్ష్యంగా ఈ భాగస్వామ్యాన్ని ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది, రాష్ట్రవ్యాప్తంగా కంటి ఆరోగ్య రిఫరల్ వ్యవస్థను, మెరుగు పరచడంలో భాగంగా జిల్లాస్థాయి టీచింగ్ హాస్పిటల్స్ ను బలోపేతం చేయనున్నారు, జిల్లా టీచింగ్ ఆసుపత్రిలో కంటి వైద్యం కోసం, ప్రత్యేకంగా ఆపరేషన్ థియేటర్, అత్యాధునిక పరికరాలను సమకూర్చనున్నారు, దీనికి సంబంధించి ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఇప్పటికే గ్యాప్ అసెస్మెంట్ పకిరియను పూర్తి చేసింది ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ , ప్రత్యేక చొరవతో, నాణ్యమైన నేత్ర వైద్యం ప్రజలకు చేరువ, ఆధునిక సాంకేతికత, నిపుణుల సేవలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా మెరుగైన కంటి సంరక్షణ, "ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం" అనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తుంది

# బీఆర్ఎస్ యువ నాయకుడుని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రవణ్ రెడ్డి ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించారు,పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి వెళ్లిన ఎమ్మెల్యే శ్రవణ్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రమాదం ఎలా జరిగిందనే వివరాలు తెలుసుకున్నారు,ఈ సందర్భంగా ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు,పరామర్శ అనంతరం శ్రవణ్ రెడ్డి ఇంట్లో ఉన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌తో మొదటిసారి దిగిన ఫొటోను చూపిస్తూ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు,కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడి, ఎలాంటి అవసరం వచ్చినా సమాచారం ఇవ్వాలని సూచించారు,ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి,వేణుగోపాల స్వామి,కౌన్సిలర్ లాడే మల్లేశం,9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి లాడే బాలు, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, విఠల్, పార్టీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,లక్ష్మారెడ్డి, మోహన్ సింగ్ నాయక్, వాజిత్, చింటూ, సంగమేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి గుండ్ల శివన్న కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి జులై 29(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలం మొగిలిగుండ్ల గ్రామ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు శివన్న గారి అమ్మ గుండె పోటుతో ఆకస్మికంగా రాత్రి స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న మర్పల్లి మాజి ఎంపీపీ బట్టు లలిత రమేష్ అన్న, మాజి జడ్పీటీసీ పబ్బే మధుకర్ అన్న, మాజి వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి ,మండల్ మాజి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాయబ్ గౌడ్ , పట్లూరు మాజి సర్పంచ్ ఇందిర అశోక్ , మర్పల్లి మండలం బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు బుచన్ పల్లి బోయిని మధుకర్ , బి ఆర్ ఎస్ యువ నాయకుడు మర్పల్లి నీలి శ్రీకాంత్ ,పట్లూరు బి ఆర్ ఎస్ యువ నాయకుడు తలారి రమేష్ , పంచాలింగల్ తాండ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకుడు హరిసింగ్ , పట్లూరు మదిరే అనంతయ్య ,మొగిలి గుండ్ల సర్పంచ్ రాచన్న ,గ్రామస్థులు తదితరులు పాల్గొని శివన్న కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియ పరిచారు.

# ఉట్కూరులో శ్రీ దత్త లింగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు.





ఉట్కూర్ జులై 29 నారాయణపేట జిల్లా ఉట్కూరు మండల కేంద్రంలోని శ్రీ దత్తాత్రే లింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం గురు పౌర్ణమి సందర్భముగా గురుపూజ మహోత్సవాలను వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో జరిపారు . ఈ సందర్భంగా గురుపూజ. భజనలు. తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువులకు భక్తులు పాదసేవలు చేశారు. గురువులు విజయరాజు మాట్లాడుతూ గురువు చూపే మార్గమే మనిషిని అజ్ఞానందకారం నుంచి జ్ఞాన వెలుగులోకి నడిపిస్తుందని అన్నారు. గురువు బోధనలను ఆచరణలో పెట్టిన వారే నిజమైన భక్తి మార్గంలో ఉంటారని పేర్కొన్నారు. అనంతరం ఆశ్రమంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన నిర్వాహకులు కోటకొండ ఎడ్ల పద్మావతి. దేవలయ కమిటీ మెంబర్స్. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఖాటిక్ సమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణిమ వేడుకలు -- కులగురు శ్రీ ధర్మవ్యాధ్ జీకి గురుపూజ



హైదరాబాద్: గురు పౌర్ణిమ సందర్భంగా తెలంగాణ ఖాటిక్ సమాజ్ ఆధ్వర్యంలో ఖాటిక్ సమాజ్ కులగురు శ్రీ ధర్మవ్యాధ్ జీ వారికి ఘనంగా గురుపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ అభివృద్ధి, ఐక్యత, యువతలో సామాజిక చైతన్యం మరియు గురువుల మార్గదర్శకత్వం యొక్క ప్రాముఖ్యతపై సభలో వక్తలు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఖాటిక్ సమాజ్ సంరక్షక్ శ్రీ నేటికర్ ప్రేమ్‌లాల్ జీ, తెలంగాణ ఖాటిక్ సమాజ్ అధ్యక్షులు శ్రీ నేటికర్ మోహన్‌లాల్ జీ, సలహాదారులు శ్రీ బిచ్కుంద సూర్య జీ, శ్రీ గోగికర్ నర్సింగ్ రావు జీ, సిటీ అధ్యక్షులు శ్రీ గోగికర్ రాజేష్ జీ, ప్రధాన కార్యదర్శి శ్రీ కాంబ్లేకర్ సందీప్ కుమార్ జీ, కోశాధికారి శ్రీ జమాల్‌పూర్ సాయిబాబా జీ, ఉపాధ్యక్షులు శ్రీ అగల్‌ద్యూటీ గంగారాం జీ, శ్రీ నర్సింగ్ రావు జీ, యూత్ అధ్యక్షులు శ్రీ బాలాజీ జీ, అలాగే శ్రీ రాజ్ సాగర్, శ్రీ ఘ్యాంశ్యామ్ జీ, శ్రీ వాంకర్ విశాల్ జీ, శ్రీ కాంబ్లేకర్ రవీందర్ జీ, శ్రీ కాంబ్లేకర్ జాన్కిరామ్ జీ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం సమాజ ఐక్యతకు కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ

# టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడి పై భార్య పిర్యాదు

విజయవాడ ఎన్టీఆర్ జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ పై ఆయన భార్య సొంగా శాంతి శ్రీ మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. అర్ధరాత్రి మద్యం సేవించి దాడి చేయడంతో డయల్ 112 కు శాంతి శ్రీ కాల్ చేసింది. పోలీసులు ఆమెను సురక్షితంగా పుట్టింటికి గూడవల్లి పంపారు. అక్రమ సంబంధం పెట్టుకుని ప్రతి రోజూ తన పై దాడి చేస్తున్నాడని శాంతిశ్రీ మీడియా ముందు వెల్లడించారు. కత్తిపేరతో తనపై రాత్రి దాడి చేయబోయాడని కన్నీరు పెట్టుకుంది. తన భర్త వల్లన ప్రాణహాని ఉందని పోలీసులు తనకు రక్షణ కల్పించాలని సొంగా శాంతి శ్రీ వేడుకోంటోంది. .

# పలు గ్రామాలలో పర్యటించిన బిజెపి నాయకులు నున్న రవికుమార్.



ఖమ్మం/తల్లాడ జులై 29 ప్రజాబలం:సర్ మండల ప్రవాస్ అభియాన్ లో భాగంగా సత్తుపల్లి అసెంబ్లీ, తల్లాడ మండలంలోని నారాయణపురం కొడవటిమెట్ట పలు గ్రామాల్లో పాలేరు అసెంబ్లీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నున్న రవికుమార్ పర్యటించారు. 19 బూతు మాజీ ఎంపీటీసీ చల్లా తిరుమలాదేవి 20,22 బిఎల్ఏలు వేము అశోక్,పెరిక కిరణ్ ఇంటి వద్ద బి ఎల్ ఓ లు రాయల విజయలక్ష్మి షేక్ శైలజ కలిసి సర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు వారినీ శాలువాతో సన్మానించారు. అనంతరం తల్లాడ హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ముత్యాలమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవలే నిర్వహించిన మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ గా గెలుపొందిన పెరిక స్వర్ణలతని శాలువాతో గోశాల నిర్వాహకులు కొత్త సత్యనారాయణ రెడ్డిని శాలువాతో సత్కరించారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లానాగులు , ప్రధాన కార్యదర్శులు రాయల్ రమేష్,పెరిక కిరణ్, మండల ట్రెజరీ యద్దనపూడి శ్రీనివాసరావు, మండల కిసాన్ మోర్చా చోడ నాగేశ్వరరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు వేమో అశోక్,నరసింహారావుమరియు , మహిళ మోర్చా నాయకురాలు నన్నపనేని శారద మరసకట్ల బాబురావు తలపురెడ్డి బసిరెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో బిఎల్ఎ ఇన్చార్జ్ రాయల రాము.



ఖమ్మం/తల్లాడ జులై 29 ప్రజాబలం:తల్లాడ మండలంలోని ముద్దునూరు గ్రామంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం స్థానిక సాయిబాబా దేవాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ బిఎల్ఎ ఇంచార్జ్ రాయల్ రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి రోగులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం అభినందనీయమని కమిటీ నిర్వాహకులను అభినందించారు. ఆయనకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల నరసింహారావు, ఎస్ వి రెడ్డి, వనిగండ్ల శ్రీనివాసరావు, సాధం లక్ష్మణరావు, జి సత్యనారాయణ, అన్నెం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బారును సద్వినియోగం చేసుకోండి.
## సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 29 ప్రజాబలం:ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో గురువారం నిర్వహించే ప్రజా దర్బారును సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి, రాష్ట్ర నాయకులు దయానంద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భూ సంబంధిత సమస్యలు, ఇందిరమ్మ ఇల్లు సంబంధిత సమస్యలు, ఇతర వ్యక్తిగత ప్రభుత్వ సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు.



# గురు పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రత్యేక పూజలు



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి జూలై 29: గురు పౌర్ణమి సందర్భంగా పెనుబల్లి లోని శ్రీ సాయిబాబా ఆలయంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, గురువుల ఆశీస్సులు ప్రతి ఒక్కరి జీవితానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు.

# 12.81 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే మట్టా రాగమయి



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి జూలై 29: పెనుబల్లి మండలానికి చెందిన 42 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద రూ. 12,81,500 విలువైన చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా సకాలంలో ఆర్థిక చేయూత అందిస్తున్నామని తెలిపారు. అలాగే పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజా సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ, రెవెన్యూ అధికారులు, ఎస్సై, పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పదుమర్తి విశ్వనాథ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలకు అండగా 'ఓమెన్ షెల్టర్ హోమ్' ప్రారంభం




సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి జూలై 29: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మసీద్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఉమెన్ షెల్టర్ హోమ్ స్త్రీ శక్తి సదన్ గ్రామ వికాస్ వసతి గృహాన్ని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఒంటరి మహిళలు, జీవనాధారం లేని వారు, మానసిక సమస్యలతో బాధపడుతున్న మహిళలు, దివ్యాంగులు, అవసరాన్ని బట్టి ఆశ్రయం కావాల్సిన ఇతర మహిళలకు ఈ షెల్టర్ హోమ్ సేవలు అందిస్తుందని తెలిపారు. అలాగే భార్యాభర్తల మధ్య తలెత్తే విభేదాల పరిష్కారం కోసం ప్రత్యేకంగా కౌన్సెలింగ్ సెంటర్ కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రిహానా బేగం, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, 4వ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, కౌన్సిలర్ తోట సుజలారాణి, ఉమెన్ షెల్టర్ హోమ్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఫౌండర్ సూర్యనారాయణ, రూరల్ సీఐ, ఎస్ఐ, కార్యదర్శులు అనురాధ, ప్రభావతి, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కాకమ్మ కథలు చెప్పడంలో ఆరి తేరిన మణికొండ కాంగ్రెస్ నాయకులు.

## వెల వెల బోతున్న పంచవటి కాలనీ గ్రంథాలయము.

గండిపేట ప్రజాబలం ప్రతినిధి 29 జులై 2026పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్న చందన గత కొన్ని రోజులుగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన ఓటర్ జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సహాయ శిబిరంల మాదిరిగా తాము ప్రజల సహాయార్థం ఏదో ఉద్ధరిస్తామనీ ప్రగల్బలు చెప్పడం, తూతూ మంత్రంగా ఒక ఫోటో దిగి పత్రికా ప్రకటన విడుదల చేయడం ఆనవాయితీగా పాటిస్తున్నారు తప్ప, ప్రజా సేవకు ఏమీ చేయడం లేదనే విషయం వెల వెల బోతున్న పంచవటి కాలనీ గ్రంథాలయ ప్రాంతం నిరూపిస్తుంది.




రాజ్యాంగ బద్ధమైన ప్రాథమిక ఓటు హక్కును సద్వినియోగ పరుచు కోవాలంటే ఓటు డిజిటలైజేషన్ ప్రక్రియ తప్పకుండా చేయాలని అన్యధా ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తలపెట్టిన ఓటర్ జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సహాయ శిబిరం బుధవారం రోజున పంచవటి కాలనీ కమ్యూనిటీ హాలులో స్థానిక బూతులెవల్ అధికారులతో కలిసి పని చేయడం, ప్రజానీకంనకు ఓటు వివరాలు తెలియ పరుస్తు, ఎన్యూమరెశన్ ధరకాస్తూ ఫారం పూరించడం, 2002 లో వారి యొక్క లేదా వారి పరివారం సభ్యుల ఓటు వివరాలను తెలిపి మ్యాపింగ్ చేయడంలో సంపూర్ణ సహకారన్ని అందించడం జరిగిందని మణికొండ, నెక్నంపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు సీతారాం ధూళిపాల, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, సుమనలిని, బొడ్డు శ్రీధర్, సుమన్ తదితరులు తెలియ చేశారు.

## హైడ్రా కు మద్దతుగా ర్యాలీ

మేడ్చల్ హైడ్రా కు మద్దతుగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర గౌడ్.. మెట్టు సాయికుమార్ చైర్మెన్ ఫిషర్మెన్ ఆధ్వర్యంలో తమ్మడి కుంట చెరువు వద్ద ర్యాలీ నిర్వహించారు. వర్షం కూడా లెక్క చేయకుండాన హైడ్రా కమిషనర్ రంగనాథ్ మద్దత్తు దారులు వచ్చారు. చుట్టుపక్క కాలనీవాసులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి మద్దతు తెలిపారు. హైడ్రా వల్ల వర్షాకాలం ఇబ్బందులు తప్పాయని కాలనీ వాసులు అన్నారు. హైడ్రా ఉండాల్సిందేనని నినాదాలు చేసారు.

# తల్లాడ బస్ స్టాండ్ ని ఆకస్మికంగా సందర్శించిన డిపో మేనేజర్ దేవరాజు



**ఖమ్మం/తల్లాడ జూలై 29 ప్రజాబలం:** తల్లాడ మండల కేంద్రం లోని ఆర్టీసీ బస్ స్టాండ్ లో గురువారం మధిర డిపో మేనేజర్ టి దేవరాజు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం ఆర్టీసీ కాంప్లెక్స్ లో షాప్ ల వివరాలు వాటి అద్దె వసూళ్లు పెండింగ్ లో ఉన్న షాప్ ల వివరాలు కంట్రోలర్ ని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన అద్దె లు కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిత్యం ప్రయాణం చేసే ప్రయాణికుల సమస్యలు ఏమి లేకుండా చూడాలని ప్రతి బస్ పాయింట్ లో పెట్టి టైమ్ డేట్ సైన్ పెట్టి పంపించాలని కంట్రోలర్ కి డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మధిర డిపో మేనేజర్ టి. దేవరాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకటేశ్వర్లు, కంట్రోలర్ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పులులు అడవుల ఆరోగ్యానికి సూచికలుగా నిలుస్తాయి.

## తల్లాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా

## ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం

## అవగాహన ర్యాలీ, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

**ఖమ్మం/తల్లాడ జులై 29 ప్రజాబలం** అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తల్లాడ అటవీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.

తల్లాడ రేంజ్ కార్యాలయం నుంచి తల్లాడ బస్టాండ్ మీదుగా తల్లాడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి జి. ఉమా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అటవీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు.




అనంతరం తల్లాడ జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా మాట్లాడుతూ అడవులు పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకమని, పులులు అడవుల ఆరోగ్యానికి సూచికలుగా నిలుస్తాయని తెలిపారు. పులులు మరియు ఇతర వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవులను కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని విద్యార్థులకు వివరించారు.




విద్యార్థుల్లో పులుల సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమా చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో జి. ఉమా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, తల్లాడ; బి. బాలాజీ, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్; ఆర్. కవిత, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్; పి. కిషోర్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్; వి. స్వాతి, లావణ్య, సమత, అరుణ, శ్రీకాంత్, భీమా, హరికృష్ణ, ఆజాం అలీ, వీరభద్రం, ఎస్.కె. పాషా, నాగరాజు తదితర అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరంలో 78 మందికి కంటి పరీక్షలు....

## 35 మందికి కంటి ఆపరేషన్లు....



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరంను ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్.భరత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 78 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 35మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో

లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. రోగులకు శిబిరం లో ప్రత్యేక కంటి పరీక్షలు నిర్వహించి పలు సూచనలు,మందులు అందజేశారు. ప్రతి ఒక్కరు జీవితకాలము కంటిచూపును కలిగి ఉండుటకు ప్రతి రోజు నిత్య భోజనంలో విటమిన్- ఏ తో కూడిన ఆహార పదార్థాలు క్యారెట్,ఆకుకూరలు,చేపలు అధిక మొత్తంలో భుజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి కొత్ర బాలాజీ, హెల్త్ ఎడ్యుకేటర్ ఓరుగంటి. శ్రీనివాస్ , మలిపెద్ది సురేష్,సాయి , రోగులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవలందిస్తున్న లయన్స్ క్లబ్బులు

# మానవసేవే మాధవసేవ

## నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో డాక్టర్ కాపా చంద్రకళ

**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 29 ప్రజాబలం:** వైరాలోని ఎస్వీఎస్ గార్డెన్ లో మంగళవారం రాత్రి వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ మరియు నూతన మహిళా క్లబ్ అవని నూతన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ కాపా చంద్రకళ పాల్గొన్నారు. వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ కాపా చంద్రకళ మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవని మార్గంలో నిస్వార్థతో నిబద్ధతతో ఒక ప్రణాళిక బద్ధంగా 21 సంవత్సరాలుగా వైరా లయన్స్ క్లబ్ సేవలందిస్తోందని ఆమె తెలిపారు. నూతన క్లబ్బుల ప్రమాణస్వీకారాన్ని నూతన సభ్యులను ఫాస్ట్ గవర్నర్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వి డి జి వన్ సతీష్ కుమార్ కోడె






సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. పిఎస్టిలుగా కొల్లా రాంబాబు గద్దె నీరజ ఉయ్యూరి రామకృష్ణ కార్యవర్గం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రమాణ స్వీకారం చేయించారు వారు మాట్లాడుతూ సమాజంలో క్లబ్బుల సేవలను విస్తరించాలని దానికనుగుణంగా నూతన కార్యవర్గం సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పి డి జి లు మోత్కూరి మురళీధర్ రావు,యానాల మోహన్ రెడ్డి, అమృతవల్లి కోటేశ్వరరావు,రీజన్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు, జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్, క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్ రావ్, ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిఈటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు,ప్రోగ్రాం చైర్ పర్సన్ నూకల ప్రసాద్ రావు,కోచైర్ పర్సన్ ఉంద్రు వరలక్ష్మి, వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు జిల్లా నాయకులు మందడపు ప్రభాకర్ రెడ్డి మూడు క్లబ్బుల సెక్రటరీ కోశాధికారులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దైవ స్వరూపమే గురువు: దత్తగిరి పీఠాధిపతులు

## బర్దిపూర్‌లో వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

## రథోత్సవం, తులాభారం.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**జహీరాబాద్, జూలై 29 ప్రజాబలం ప్రతినిధి:** అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించి, ధర్మమార్గంలో నడిపించే దైవ స్వరూపమే గురువని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ డా. సిద్ధేశ్వరానంద గిరి మహారాజ్ పేర్కొన్నారు. గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆశ్రమంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో వారు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఉదయం గోపూజతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం వేద విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించగా, గురు చరిత్ర పారాయణం, రుద్ర సహిత దత్త యజ్ఞం, ప్రత్యేక హోమాలు, మహామంగళహారతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అవధూత గిరి





మహారాజ్ వారికి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించగా, రుద్రాక్ష మాలలతో తులాభారం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు పెద్దఎత్తున పాల్గొని గురుపాద పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.

వేడుకలకు మాజీ కేంద్ర మంత్రి భగవంత్ ఖూబా, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సునీత హనుమంతరావు పాటిల్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఆశ్రమాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు తాగునీరు, అన్నప్రసాదం, పార్కింగ్, భద్రత తదితర ఏర్పాట్లను విస్తృతంగా చేశారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆశ్రమం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, భక్తుల జయజయధ్వానాలతో ఆ ప్రాంతమంతా భక్తిమయ వాతావరణం నెలకొంది.



## మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆక్రమణల గుర్తింపు
## భవానీ మందిర్, హనుమాన్ మందిర్ రోడ్ల పరిశీలన



**జహీరాబాద్, జూలై 29 ప్రజాబలం ప్రతినిధి:** పట్టణ అభివృద్ధిలో భాగంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం ప్రతిపాదిత 40 అడుగుల రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించేందుకు మున్సిపల్ కమిషనర్ జి. ప్రభాకర్ బుధవారం భవానీ మందిర్ రోడ్, హనుమాన్ మందిర్ రోడ్‌లను పరిశీలించారు. ఆయనతో పాటు టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ రావు, టీపీఎస్ మంజు భార్గవి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు. పరిశీలన సందర్భంగా రహదారుల ప్రస్తుత పరిస్థితిని, మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన 40 అడుగుల వెడల్పును అధికారులు పరిశీలించారు. రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి, మాస్టర్ ప్లాన్ నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలో రహదారులు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.




## జాతీయ 'వాగ్దేవి' పురస్కారం అందుకున్న ఢిల్లీ వసంత్
## కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఘన సత్కారం



**జహీరాబాద్, జూలై 29 ప్రజా బలం ప్రతినిధి:** జహీరాబాద్‌కు చెందిన ప్రముఖ సామాజికవేత్త, జాతీయ రైతు ఉద్యమ నాయకుడు ఢిల్లీ వసంత్‌కు న్యూఢిల్లీలో ప్రతిష్ఠాత్మక 'వాగ్దేవి పురస్కారం' ప్రదానం చేశారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

ప్రజా సంక్షేమం, రైతు సమస్యల పరిష్కారం, గ్రామీణాభివృద్ధి, యువత సాధికారత రంగాల్లో దశాబ్దాలుగా అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. గ్రామోదయ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ టెక్నాలజీ వ్యవస్థాపకుడిగా గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, పారిశ్రామిక అవగాహన కల్పించడంలో ఆయన చేసిన కృషిని పురస్కార కమిటీ ప్రశంసించింది. రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడం, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం, దేశవ్యాప్తంగా నిర్వహించిన 7,000 కిలోమీటర్ల 'కుంభ సందేశ యాత్ర' వంటి కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు.

పురస్కారం అందుకున్న అనంతరం ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ, ఈ గౌరవాన్ని రైతులకు, యువతకు, తనతో కలిసి పనిచేసిన సహచరులకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.ఎల్. లక్ష్మణ్‌తో పాటు పలువురు ఎంపీలు, ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, రైతు సంఘాల నాయకులు, తెలంగాణకు చెందిన ప్రముఖులు పాల్గొని ఢిల్లీ వసంత్‌ను అభినందించారు.

## ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం.

### పులుల సంరక్షణ అడవుల పరిరక్షణపై అవగాహన ర్యాలీ.
### హాజరైన జిల్లా అటవీశాఖ అధికారి అనూజ్ అగర్వాల్,
### ఎఫ్ ఆర్ వో పుల్లయ్య.

**ఖమ్మం/సత్తుపల్లి జూలై 29 ప్రజాబలం:**ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో బుధవారం అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని సత్తుపల్లి అటవీశాఖ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా అటవి శాఖ అధికారి అనూజ్ అగర్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని వివరించారు. అట్టి విశాఖకు సంబంధించిన పలు నర్సరీలు ప్లాంట్లను పరిశీలించారు, అనంతరం సత్తుపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి పుల్లయ్య మాట్లాడుతూ పులులు ఇతర వైద్య ప్రాంతంలో రక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడంలో







అడవులు ఎంత దోహదపడతాయని పర్యావరణ సమతుల్యతకు అడవులు ఎంతో కీలకమని తెలిపారు. విద్యార్థులకు పులుల సంరక్షణ పరిరక్షణ పర్యావరణం పై వ్యాచారచన పోటీలు నిర్వహించి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సత్తుపల్లి ప్రధాన రహదారిలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి పులులను కాపాడుదాం ..అడవులను రక్షిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిత అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ వో పుల్లయ్య, విశాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## గురు పౌర్ణమి సందర్భంగా రామాలయంలో
## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు...

### భక్తులకు అన్నప్రసాద పంపిణీ ..
### రామాలయ ప్రధాన అర్చకులు కందడై వరదరాజన్ అయ్యంగార్...

గురు పౌర్ణమి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పౌర్ణమి రోజు విష్ణు స్వరూపమైన సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో వ్రతాలు చేయడం, సూక్ష్మంలో మోక్షమార్గం పొందుటకు సులువైన మార్గమని తెలిపారు. రామాలయంలో భక్తులచే సామూహికంగా 12 మంది జంటలచే వ్రతాలు నిర్వహించి, అనంతరం తీర్థ ప్రసాదాల పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెల పౌర్ణమికి సామూహికంగా వ్రతాలు ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు.పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద పంపిణీ చేశారు.వివిధ ప్రాంతాల నుండి 480 మందిభక్తులు పాల్గొన్నరాని తెలిపారు.రామాలయ భజన మండలి,నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులచే ప్రత్యేక భజనలు చేశారు.ఈ కార్యక్రమంలో కందాడై శ్రీనివాసచార్యులు, కరుణశ్రీ ,అర్థం రవీందర్,మల్లేష్, రమాదేవి,శారద,భక్తుల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సికింద్రాబాద్--శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్‌కు భూసేకరణ పూర్తి
## అల్వాల్‌లో గజానికి రూ.1.10 లక్షల పరిహారం.. నెలన్నరలో భూ యజమానులకు చెల్లింపులు





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, జూలై 29 (ప్రజాబలం):** సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట్ వరకు ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఎలివేటెడ్ కారిడార్ పనులు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో శరవేగంగా సాగుతున్నాయి. ప్రాజెక్టు పరిధిలోని ఐదు గ్రామాలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది.

ఇప్పటికే పోతాయిపల్లి, లోతుకుంట, తూంకుంట గ్రామాల్లో భూసేకరణ పూర్తికాగా, చివరిదైన అల్వాల్ గ్రామానికి సంబంధించిన జిల్లా స్థాయి భూసేకరణ కమిటీ (డీఎల్ఎన్‌సీ) సమావేశంలో గజానికి రూ. 1.10 లక్షల పరిహారం ఖరారు చేశారు. ఈ నిర్ణయంపై భూ యజమానులు హర్షం వ్యక్తం చేస్తూ సంతృప్తి తెలిపారు.

అల్వాల్‌లోనూ భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకోవడంతో, వచ్చే నెల లేదా నెలన్నర రోజుల్లో భూ యజమానులందరికీ పరిహారం చెల్లించేందుకు అధికారులు చర్యలు వేగవంతం చేసినట్లు వెల్లడించారు. దీంతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులకు భూసేకరణ పరంగా ఉన్న ప్రధాన అడ్డంకులు తొలగనున్నాయి.

## మర్పల్లి గురు పౌర్ణమి సందర్భంగా సేవాలాల్
## మహారాజ్ కి ఘనంగా పూజలు




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 29(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలంగురు పౌర్ణమి నాడు మా ఒక్క గురువు సేవాలాల్ మహారాజ్ గారి పూజ చేయడం జరుగుతుంది సేవాలాల్ సేన మర్పల్లి మండల్ కమిటీ సభ్యులుచైర్మన్ నీలకంఠం రాథోడ్ వైస్ చైర్మన్ చందర్ నాయక్ కమిటీ సభ్యులు పాండు నాయక్ సునీల్ విజయ్ సురేష్ రమేష్ శ్రీనివాస్ కమిటీ సభ్యులు గ్రామ నాయక కార్బరీ పూజారిలు పాల్గొనడం జరిగింది అని తెలిపారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com